## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:221 | ఆదివారం మార్చి 08, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఖమేనీ నలుగురు కుమారులు క్షేమం

ఇజ్రాయెల్ తొలి దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లి అలీ ఖమేనీ మృతి తీవ్ర సంచలనమైంది. దీంతో మధ్యప్రాచ్యంలో ఒక్కసారిగా ఉద్రిక్తతలు తలెత్తాయి. ఇజ్రాయెల్ దాడుల్లో ఖమేనీపాటు ఆయన కొడుకుల్లో ఒకరు మృతి చెందినట్టు తొలి వార్తలు వచ్చాయి. అయితే తాజా సమాచారం ప్రకారం ఆయన కుమారులు నలుగురు క్షేమంగా ఉన్నారు.

పేజి 2లో ▶

ఆన్‌లైన్‌లో ఫోటోలు విడుదల



## గూగుల్ సిఇవో పిచాయ్‌కు భారీ జీతం

**కంపెనీ లాభాల దృష్ట్యా జీతం 692 మిలియన్ డాలర్లకు పెంపు**

గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ నాయకత్వంలో అల్ఫాబెట్ మార్కెట్ విలువ పైపైకి దూసుకెళుతోంది. కంపెనీ భారీ మొత్తంలో లాభాలు గడిస్తోంది. గతంలో 535 బిలియన్ డాలర్లు ఉన్న మార్కెట్ విలువ ఇప్పుడు 3.6 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఈ నేపథ్యంలో కంపెనీ ఉన్నతి కోసం ఎంతగానో కృషి చేస్తున్న సుందర్ పిచాయ్‌కి అల్ఫాబెట్ శుభవార్త చెప్పింది. తాజాగా, భారీ మొత్తంలో ప్యాకేజీని ప్రకటించింది. ది ఫైనాన్షియల్ టైమ్స్ శనివారం తెలిపిన వివరాల మేరకు.. పిచాయ్ ప్యాకేజీని రానున్న మూడేళ్లలో 692 మిలియన్ డాలర్లకు పెంచుతూ అల్ఫాబెట్ కీలక నిర్ణయం తీసుకుంది. మన ఇండియన్ కరెన్సీలో దాని విలువ 6,361 కోట్ల రూపాయలు. పేజి 2లో ▶



## టీమ్ఇండియా vs కివీస్..

**పొట్టి ఫార్మాట్‌లో ఎవరిది పైచేయి?**



టీ20 ప్రపంచకప్ 2026 తుదిపోరు ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియం వేదికగా భారత్, న్యూజిలాండ్ మధ్య జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగిన టీమ్ఇండియా తడబడుతూనే ఫైనల్‌కు చేరుకుంది. అభిషేక్ శర్మ ఫామ్ లేమి, వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో తేలిపోతుండటం, శివమ్ దూబె బంతితో ధారాళంగా పరుగులివ్వడం వంటి సమస్యలు మన జట్టును వేధిస్తున్నాయి. పేజి 2లో ▶

## తెలంగాణలో 40 డిగ్రీలు దాటిన గరిష్ఠ ఉష్ణోగ్రతలు



హైదరాబాద్: మార్చి ప్రథమార్ధంలోనే తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. రాష్ట్రంలో పలు చోట్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. గతేడాది కంటే ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ చెప్పింది. చిన్న పిల్లలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ ఏడాది అధిక వర్షపాతం, ఎక్కువ చలి తీవ్రత వల్లే ఎండలు అధికంగా ఉంటాయని పేర్కొంది.

# హింసను కోరిన ప్రేమపెళ్లి

- మహిళల రక్షణ సమాజం బాధ్యత
- వారి కోసం ఎన్నో చట్టాలు తెచ్చాం
- ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలు అమలు
- మహిళా వేధింపులను నిలదీసే సమాజం రావాలి
- స్టాండ్ విత్ హర్ కార్యక్రమంలో సీఎం రేవంత్



మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భహంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శు భాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని.. పేజి 2లో ▶

## ఆపరేషన్ 'వజ్ర ప్రహార్'..

**ఏపీ వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్**



2లో

- లక్ష్యం: గంజాయి సరఫరాను అరికట్టడం మరియు రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతలను పరిరక్షించడం.
- నిర్బంధ తనిఖీలు: రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నారు. వందకు పైగా పోలీసు బృందాలు ఈ సోదాల్లో పాల్గొంటున్నాయి.
- హాట్ స్పాట్స్ గుర్తింపు: రాష్ట్రవ్యాప్తంగా గంజాయి రవాణా మరియు విక్రయాలు జరిగే 849 హాట్ స్పాట్లను పోలీసులు గుర్తించారు.

# కీలక పరిణామం.. లొంగిపోయిన 130 మంది మావోయిస్టులు

**భారీ లొంగుబాటు: మొత్తం 130 మంది మావోయిస్టులు తమ ఆయుధాలతో సహా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో లొంగిపోయారు.**

- ప్రాంతాల వారీగా: లొంగిపోయిన వారిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ (125 మంది) కు చెందిన వారు కాగా, తెలంగాణ నుంచి నలుగురు, ఆంధ్రప్రదేశ్ నుంచి ఒకరు ఉన్నారు.
- కీలక నేతలు: మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, బడే చొక్కారావు, నూనె నరసింహారెడ్డి, మల్లా రాజిరెడ్డి వంటి వారి గన్‌మెన్లు, అలాగే కంప్యూటర్ సిగ్నల్ ఆపరేటర్లు, పీఎల్‌జీఏ బెటాలియన్ సభ్యులు ప్రభుత్వానికి లొంగిపోయారు.
- ఆయుధాల అప్పగింత: మావోయిస్టులు మొత్తం 124 ఆయుధాలను పోలీసులకు అప్పగించారు.



2లో

## అక్రమ మద్యం..

**మౌనమే జగన్ సమాధానమా?: నారా లోకేశ్**



అమరావతి: గత ప్రభుత్వ హయాంలో అక్రమ మద్యం వేల కుటుంబాలను నాశనం చేసిందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అక్రమ మద్యం ద్వారా జగన్ అనుచరుల జేబుల్లో రూ.వేల కోట్లు చేరాయని ఆరోపణలు వచ్చాయన్నారు. రూ.కోట్ల నగదు లావాదేవీలకు సంబంధించి ఈడీ ఆధారాలను బయటపెట్టినట్లు గుర్తు చేశారు. ఈ ఆరోపణలపై ఏపీ ప్రజలకు జగన్ సమాధానం చెప్పగలరా? అని ప్రశ్నించారు. 'సమాధానం చెప్పలేక.. మౌనమే జగన్ సమాధానమా' అని అన్నారు. ఇదేనా జగన్ 2019లో నిషేధం అమలు చేస్తానన్న హామీ వెనుక అసలు కథ అంటూ ఎక్స్ వేదికగా నిలదీశారు.

## వైకాపాకు సేవతో ఆర్టీసీకి రూ.3.23 కోట్ల నష్టం

అమరావతి: వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ ప్లీనరీకి, బీసీల సభకు పెద్దఎత్తున ఆర్టీసీ బస్సులను వినియోగించగా.. వాటికి పూర్తిస్థాయిలో అద్దె చెల్లించకుండా రాయితీలు పొందినట్లు బయటపడింది. పేజి 2లో ▶



## భారీగా పెరిగిన వంట గ్యాస్ ధరలు

- ధరల పెంపు: చమురు సంస్థలు గృహ వినియోగ (14.2 కేజీలు) ఎల్‌పీజీ సిలిండర్‌పై రూ. 60, కమర్షియల్ (19 కేజీలు) సిలిండర్‌పై రూ. 115 పెంచాయి.
- కారణం: పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో అంతర్జాతీయంగా చమురు ధరల్లో మార్పులే ఈ పెంపునకు కారణమని తెలుస్తోంది.



2లో

## సిబ్బందికి ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై అవగాహన.....

- పోలీసు విధుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దు...
- పరేడ్‌ను పరిశీలించిన అదనపు ఎస్పీ మహేందర్....

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర, పురుషోత్తం మార్చి 07 ( జన సముద్రం న్యూస్ ):-





మెదక్ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వారాంతపు పరేడ్‌లో జిల్లా అదనపు ఎస్పీ. ఎస్ మహేందర్ పాల్గొని, పోలీసు సిబ్బంది అందించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పరేడ్‌ను పరిశీలించి పోలీసు సిబ్బందికి క్రమశిక్షణ మరియు శారీరక దృఢత్వంపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, పరేడ్ నిర్వహించడం వల్ల క్రమశిక్షణ, సమయపాలనతో పాటు సిబ్బంది మధ్య సమన్వయం (కోఆర్డినేషన్) పెరుగుతుందని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి మరియు సిబ్బంది తమ విధి నిర్వహణలో అత్యంత క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. ఒత్తిడితో కూడిన విధుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు వచ్చే విధంగా అధికారులు మరియు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమం గురించి పోలీసు సిబ్బందికి వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు "సురక్షితంగా చేరుకోండి (ఎరైవ్ అలీవ్ )" కార్యక్రమం హోం మరియు రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల అమలు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టనున్నట్లు చెప్పారు.అలాగే ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు "పిల్లల భద్రత -- డ్రగ్స్‌కు నో" కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో నిర్వహించబడుతుందని జిల్లా అదనపు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డియస్పి లు ప్రసన్న కుమార్, రంగా నాథ్, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, ఆర్ఐ శైలందర్, ఎసై మల్లికార్జున్, ఆర్ఎసై లు సుభాష్, మహిపాల్, భవాని కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డిలో కలకలం.. రెండు రోజుల్లో ఐదుగురు చిన్నారుల అదృశ్యం




కామారెడ్డి నేరవిభాగం: కామారెడ్డిలో చిన్నారుల అదృశ్యం కలకలం రేపుతోంది. శుక్రవారం ఇద్దరు చిన్నారులు అదృశ్యం కాగా, ఇవాళ మరో ముగ్గురు చిన్నారులు కనిపించడం లేదు. కామారెడ్డి పట్టణంలోని గోసంగి కాలనీకి చెందిన సింహాద్రి (10), విజయ్ (9) శుక్రవారం అదృశ్యం కాగా.. శనివారం ఆర్‌బీనగర్ కాలనీకి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు సీపాత్ (8), ఆయాత్ (7), మరియం (5) అదృశ్యమయ్యారు. ఇవాళ ఉదయం ఇంటి నుంచి తండ్రితో కలిసి ముగ్గురు చిన్నారులు ఆటోలో వెళ్లారు. పిల్లల్ని షాపు వద్ద దింపేసి తాను కిరాయికి వెళ్లినట్లు తండ్రి చెబుతున్నాడు. మొత్తం ఐదుగురు పిల్లలు కనిపించకుండా పోవడంతో తల్లిండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. కామారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కామారెడ్డి అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, కామారెడ్డి రూరల్ సీఐ రామన్ ఆధ్వర్యంలో పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఎవరికైనా అదృశ్యమైన పిల్లల ఆచూకీ కనిపిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

## కీలక పరిణామం.. లొంగిపోయిన 130 మంది మావోయిస్టులు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: మావోయిస్టుల లొంగుబాటుకు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో 130 మంది మావోయిస్టులు తమ ఆయుధాలతో లొంగిపోయారు. మొత్తం 4 బస్సుల్లో కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరుకున్న మావోయిస్టులు మొత్తం 124 ఆయుధాలను అప్పగించారు. లొంగిపోయిన వారిలో 125 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారుకాగా.. నలుగురు తెలంగాణ, ఒకరు ఏపీకి చెందిన వారున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణ స్టేట్ కమిటీ ఇక లేదని ఆయన స్పష్టం చేశారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన సూచన మేరకు మావోయిస్టులు ఒక్కొక్కరుగా లొంగిపోతున్నట్లు డీజీపీ తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు స్టేట్ కమిటీ, 10మంది డివిజినల్ కమిటీ, 40మంది ఏరియా కమిటీ సభ్యులు, 70 మంది పార్టీ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం ప్రభుత్వం ఎదుట సరెండర్ అయినట్లు తెలుస్తోంది. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కీలక నేతలు దేవ్‌జీ, బడే చొక్కారావు, నూనె నరసింహారెడ్డి, మల్లా రాజిరెడ్డి గన్‌మెన్లు ఉన్నారు. వారితోపాటు మావోయిస్టు పార్టీలోని కంప్యూటర్ సిగ్నల్ ఆపరేటర్లు, పీఎల్‌జీఏకు చెందిన బెటాలియన్ లొంగిపోయింది.

## ఆపరేషన్ 'వజ్ర ప్రహార్'.. ఏపీ వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీ వ్యాప్తంగా పోలీసులు నిర్బంధ తనిఖీలు చేపట్టారు. పలు జిల్లాల్లో వందకు పైగా బృందాలతో సోదాలు చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తున్నారు. నివాస ధ్రువీకరణ పత్రాలనూ తనిఖీ చేస్తున్నారు. అనుమానిత వ్యక్తులు, గంజాయి విక్రయాలపై దృష్టి సారించారు. ఆపరేషన్ 'వజ్ర ప్రహార్'లో భాగంగా ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.

గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ సాధనే ప్రధాన లక్ష్యమని ఈగల్ ఐజీ రవికృష్ణ తెలిపారు. "రాష్ట్రవ్యాప్తంగా 100 చోట్ల ఆపరేషన్ వజ్రప్రహార్ కార్డెన్ సెర్చ్ జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి సరఫరా జరిగే 849 హాట్ స్పాట్స్ గుర్తించాం. వీటికి అడ్డుకట్ట వేసేందుకు తనిఖీలు కొనసాగుతాయి" అని ఐజీ చెప్పారు.

## వైకాపాకు సేవతో ఆర్టీసీకి రూ.3.23 కోట్ల నష్టం

మొదటిపేజీ తరువాయి

దీనివల్ల ఆర్టీసీ రూ.1.66 కోట్ల మేర నష్టపోగా, జీఎస్టీ వసూలు చేయకపోవడంతో ప్రభుత్వం రూ.1.57 కోట్లు కోల్పోయింది. శాసనసభలో శుక్రవారం ప్రవేశపెట్టిన కాగ్ నివేదికలో ఈ విషయాలు వెలుగుచూశాయి. 2022 జులైలో గుంటూరు జిల్లాలోని నాగార్జున విశ్వవిద్యాలయం మైదానంలో నిర్వహించిన పార్టీ



ప్లీనరీకి వైకాపా వివిధ జిల్లాల నుంచి 1,823 ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకుంది. వీటికి ప్రత్యేక ఛార్జీలు వసూలు చేయాల్సి ఉండగా ఆర్టీసీ అధికారులు సాధారణ ఛార్జీలే వసూలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా 10 శాతం రాయితీ కూడా ఇచ్చారు. దీంతో సంస్థ రూ.75 లక్షలు నష్టపోయింది. ప్రత్యేక బస్సులపై వసూలు చేయాల్సిన 18 శాతం జీఎస్టీని రాబట్టకపోవడంతో ప్రభుత్వానికి రూ.72 లక్షల మేర నష్టం వాటిల్లింది.

బీసీల మహాసభకూ ఇంతే..: వైకాపా 2022 డిసెంబరులో విజయవాడలో నామినేటెడ్ ప్రతినిధులతో బీసీ మహాసభ నిర్వహించింది. దీనికి జిల్లాల్లో 1,439 బస్సులను తీసుకున్నారు. వీటికి కూడా ఆర్టీసీ ప్రత్యేక ఛార్జీల బదులు సాధారణ ఛార్జీలే వసూలు చేసింది. దీనివల్ల ఆర్టీసీకి రూ.91 లక్షలు, జీఎస్టీ రాబట్టకపోవడంతో ప్రభుత్వానికి రూ.85 లక్షల నష్టం వాటిల్లింది. మొత్తంగా రెండు సందర్భాల్లో ఆర్టీసీ రూ.1.66 కోట్లు, ప్రభుత్వం జీఎస్టీ రూపంలో రూ.1.57 కోట్లు నష్టపోయాయి.

ప్రమాద క్లెయిమ్‌ల మొత్తాన్నీ వసూలు చేయలేదు

ఆర్టీసీలో అద్దె బస్సులు ప్రమాదానికి కారణమైతే.. బాధితులకు యాక్సిడెంట్ క్లెయిమ్‌లను అద్దె బస్సు యజమానే చెల్లించాలి. ఆర్టీసీ చెల్లిస్తే, ఆ మొత్తాన్ని అద్దె బస్సు యజమాని నుంచి రికవరీ చేయాలి. ఇలా వివిధ ప్రమాద కేసులకు సంబంధించి మోటారు యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రైబ్యునల్‌లో ఆర్టీసీ రూ.1.58 కోట్ల డిపాజిట్ చేసినా సంబంధిత అద్దె బస్సుల యజమానుల నుంచి వసూలు చేయలేదు. దీనివల్ల వడ్డీ రూపంలో కూడా ఆర్టీసీ రూ.76 లక్షలు కోల్పోయింది.

## భారీగా పెరిగిన వంట గ్యాస్ ధరలు

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: దేశంలో వంట గ్యాస్ ధరలు భారీగా పెరిగాయి. గృహవినియోగ ఎల్‌పీజీ సిలిండర్‌పై రూ.60, కమర్షియల్ సిలిండర్‌పై రూ.115 పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు అర్ధరాత్రి నుంచే అమల్లోకి వచ్చాయి. దీంతో హైదరాబాద్‌లో ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.965కి చేరింది. ఉజ్వల్ పథకం ద్వారా అందించే సిలిండర్ ధరల్లో మార్పు లేదని చమురు సంస్థలు స్పష్టం చేశాయి. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలోనే ధరలు పెరిగినట్లు తెలుస్తోంది.

ప్రధాన నగరాల్లో కొత్త ధరలు ఇలా.. (గృహ వినియోగ సిలిండర్..14.2కేజీ)

దిల్లీ - రూ.913
ముంబయి - రూ 912.50
కోల్‌కతా - రూ. 939
చెన్నై - రూ.928.50
హైదరాబాద్- రూ.965

వాణిజ్య సిలిండర్ ధరలు ఇవి (19కేజీ)..

దిల్లీ - రూ.1883
ముంబయి - రూ.1835
కోల్‌కతా - రూ.1990
చెన్నై - రూ.2043
హైదరాబాద్- రూ.2,105.50



## ఖమేనీ నలుగురు కుమారులు క్షేమం

మొదటిపేజీ తరువాయి

ఇందుకు సంబంధించిన ఫోటోలు ఆన్‌లైన్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. ఖమేనీ మరణించినప్పటికీ ఆయన నలుగురు కొడుకులైన ముస్తాఫ్ ఖమేనీ, మొజ్తబా ఖమేనీ, మసూదు ఖమేనీ, మెయిసమ్ ఖమేనీలు సురక్షిత ప్రాంతంలో ఉన్నట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. వారి ఫోటోలు సర్క్యులేట్ అవుతున్నాయి. ఖమేనీ మృతి తర్వాత సుప్రీం లీడర్ ఎంపిక కోసం అన్వేషణ జరుగుతున్న తరుణంలో ఫోటోలు విడుదల కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఖమేనీ తన వ్యక్తిగత జీవితాన్ని ఎప్పుడూ రహస్యంగా ఉంచేవారు. అరుదుగా మాత్రమే ఆయన తన భార్య, కుమారులతో కనిపించే వారు. క్రియాశీలక రాజకీయాలకు కుమారులను దూరంగా ఉంచేవారు. ఆయన కుటుంబంలోని ఒకరిద్దరు మాత్రమే రాజకీయాల్లో ప్రభావం కనబరచే వారని చెబుతుంటారు. ఖమేనీ భార్య మన్సూరే ఖోజస్తే బాఘెర్జాదే ఎప్పుడూ ప్రచారానికి దూరంగానే ఉండేవారు. ఇరాన్‌లోని ఓ ప్రముఖ వ్యాపారి కుటుంబంలో 1947లో ఆమె జన్మించారు. 1964 ఖొమేనీని వివాహమాడారు. ఇరాన్‌లోని తలెత్తిన ఇస్లామిక్ విప్లవంతో సహా ఇరాన్ రాజకీయ చరిత్రలో సంక్లిష్ట పరిస్థితి ఏర్పడినప్పడల్లా ఖమేనీకి ఆమె బాసటగా నిలిచారు. ఇజ్రాయెల్ ఇటీవల జరిపిన దాడల్లో ఖమేనీ మరణించడంలో ఆయన కుటుంబం భవిష్యత్తు, ప్రతీకార చర్యలకు దిగే అవకాశాలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సమయంలో ఖమేనీ స్థానంలో ఎవరు వచ్చినా వాళ్లను లక్ష్యంగా చేసుకుంటామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశ ప్రభుత్వం నియమించిన ఏ నాయకుడినైనా నిస్సందేహంగా అంతం చేస్తామని హెచ్చరించారు. ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టేది లేదన్నారు. ఈ క్రమంలోనే ఖమేనీ రెండో కుమారుడు మజ్తబాను తమ సుప్రీం నేతగా ఇరాన్ అసెంబ్లీలోని కీలక నేతలు ఎన్నుకున్నట్టు ప్రచారం జరుగుతోంది.

## గూగుల్ సిఇవో పిచాయ్‌కు భారీ జీతం

మొదటిపేజీ తరువాయి

692 మిలియన్ డాలర్లలో పిచాయ్ జీతం

కేవలం 2 మిలియన్ డాలర్లు మాత్రమే. మిగిలినదంతా పనితీరు ఆధారిత స్టాక్స్ , పరిమిత స్టాక్స్ రూపంలో ఉండనుంది. పిచాయ్‌కి ఇచ్చే పనితీరు ఆధారిత స్టాక్స్ విలువ 126 మిలియన్ డాలర్లుగా ఉంది. పరిమిత స్టాక్స్ ద్వారా పిచాయ్ 84 మిలియన్ డాలర్లు అందుకోనున్నారు. అల్ఫాబెట్ అనుబంధ సంస్థలు వ్యోమోలో 130 మిలియన్ డాలర్ల విలువైన షేర్స్.. వింగ్ ఏవియేషన్‌లో 45 మిలియన్ డాలర్ల విలువైన షేర్లను యజమాన్యం కేటాయించింది. పిచాయ్ నాయకత్వం మీద ఉన్న నమ్మకంతోటే ప్యాకేజీ భారీగా పెంచినట్లు అల్ఫాబెట్ బోర్డ్ పేర్కొంది. కాగా, 53 ఏళ్ల సుందర్ పిచాయ్ 2004లో అల్ఫాబెట్‌లో ఉద్యోగంలో చేరారు. క్రోమ్‌ను అభివృద్ధి చేయటంలో కీలక పాత్ర పోషించారు. అంచెలంచెలుగా ఎదిగి గూగుల్ సీఈఓ స్థానానికి చేరుకున్నారు.

## టీమ్‌ఇండియా VS కివీస్.. పొట్టి ఫార్మాట్‌లో ఎవరిది పైచేయి?

మొదటిపేజీ తరువాయి

సెమీస్‌లో భారీ స్కోర్ చేసినా.. ఇంగ్లాండ్‌పై టీమ్‌ఇండియా కేవలం 7 పరుగుల తేడాతో మాత్రమే గెలిచింది. ఇది భారత శిబిరాన్ని కలవరపాటుకు గురి చేస్తోంది. మరోవైపు సెమీఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై భారీ విజయంతో న్యూజిలాండ్ రెట్టించిన ఉత్సాహంతో ఫైనల్‌లో అడుగుపెట్టింది. ఈ నేపథ్యంలో పొట్టి ఫార్మాట్‌లో ఈ ఇరు జట్ల గత ప్రదర్శనలు ఎలా ఉన్నాయో ఓ సారి చూద్దాం..!

**టీ20ల్లో టీమ్‌ఇండియాదే పైచేయి!**

భారత్, కివీస్ ఇప్పటి వరకు 30 టీ20ల్లో ముఖాముఖి తలపడ్డాయి. ఇందులో భారత్ 18 మ్యాచ్‌లు గెలిస్తే, న్యూజిలాండ్ 11 మ్యాచుల్లో విజయం సాధించింది. ఒక మ్యాచ్ టైగా ముగిసింది.

స్వదేశంలో టీమ్‌ఇండియా 11 మ్యాచుల్లో గెలిస్తే.. కివీస్ 4 టీ20ల్లో విజయం సాధించింది.

న్యూజిలాండ్ గడ్డపై భారత్ 7, భారత గడ్డపై న్యూజిలాండ్ 5 మ్యాచుల్లో సత్తా చాటింది. తటస్థ వేదికల్లో కివీస్ 2 మ్యాచ్‌లు గెలిచింది.

టీ20 వరల్డ్ కప్ టోర్నీలో ఇలా..

టీ20 వరల్డ్ కప్‌లో ఇప్పటి వరకు ఈ జట్లు మూడు సార్లు తలపడ్డాయి. ఆ మూడు సందర్భాల్లోనూ విజయం కివీస్‌దే.

న్యూజిలాండ్‌పై భారత్ ఒక మ్యాచ్‌లో అత్యధికంగా 180, అత్యల్పంగా 79 పరుగులు చేసింది.

టీమ్‌ఇండియాపై న్యూజిలాండ్ అత్యధికంగా 190, అత్యల్పంగా 111 రన్స్ చేసింది.

టీ20 ప్రపంచకప్‌లో ఇలా కివీస్ జట్టు.. టీమ్‌ఇండియాపై ఇప్పటి వరకు స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శించింది. అయితే ఈసారి ఫైనల్‌లో భారత్ గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలని టీమ్‌ఇండియా అభిమానులు కోరుకుంటున్నారు. అలాగే భారత్ వరుసగా రెండు సార్లు టైటిల్ నెగ్గి రికార్డు సృష్టించాలని ఆకాంక్షిస్తున్నారు.

## హింసను కోరిన ప్రేమపెళ్లి

మొదటిపేజీ తరువాయి

సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 'మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మన బాధ్యతల్ని నెరవేర్చాలని సీఎం సూచించారు. మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇచ్చామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళల శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపులను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**జనసముద్రం న్యూస్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాలను ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూపొందించిన. ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో మంచి స్పందన కనిపించింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా కౌన్సిలర్లను, మున్సిపల్ మహిళా సిబ్బందిని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఘనంగా సన్మానించారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటూ వారి సేవలను ఎమ్మెల్యే అభినందించారు. మహిళలకు సమాజంలో మరింత గౌరవం, అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, యువతతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మున్సిపాలిటీ కార్యాలయం నుండి ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీధుల గుండా స్థానిక కూడలి వరకు సాగింది. ర్యాలీలో పాల్గొన్న వారు పరిశుభ్రతపై నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మొదటి 15 రోజులు పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక కార్యక్రమాలు



చేపట్టనున్నారు. ఇందులో భాగంగా మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు కలిసి పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పరిసరాలను శుభ్రం చేస్తూ స్వచ్ఛత కార్యక్రమాలను ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. అదేవిధంగా మున్సిపాలిటీ నాల్గవ వార్డులో డ్రైనేజీలను శుభ్రం చేసే పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగును తొలగిస్తూ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల ఫలాలను ప్రతి ఇంటికి చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యం, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాల విజయవంతానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరిస్తే అశ్వారావుపేట మున్సిపాలిటీ రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా నిలుస్తుందని అన్నారు.

ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణలో భాగంగా పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలను దశలవారీగా అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి వార్డులో ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, కౌన్సిలర్లు, దేరంగుల ప్రసాద్, దగ్గుమల్లి మౌనిక, చిన్నంశెట్టి శ్రీను, కట్ట సింధుజ, కొట్టే నాగ సునీత, షేక్ రహీన, కారం కనకదుర్గ, మిండా హరిబాబు, నార్లపాటి మహేష్ బాబు, పట్టం రమ్య, మోర్ల రాజేశ్వరి, దండ బత్తుల ఆదిలక్ష్మి, తిరుమల శెట్టి వెంకన్న బాబు, షేక్ నూర్జహాన్, నార్లపాటి దివాకర్, జూపల్లి ప్రమోద్, సుంకవల్లి వీరభద్రరావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, సూరపనేని పని, మున్సిపల్ కమిషనర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి .వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

సమాజంలో ప్రతి ఒక్క అమ్మాయి ఉన్నత చదువు చదవడంతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆమనగల్లు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని అరబిందో హైస్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వైస్ చైర్మన్ తల్లోజు గీత, కౌన్సిలర్ ధోలి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గీత.




మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని,మహిళలు లేకపోతే మానవమనుగడ లేదన్నారు. నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ సుధీర్ రెడ్డి, అకాడమిక్ అడ్వైసర్ ప్రేమకుమారి,ప్రిన్సిపాల్ నాగమణి, ఉపాధ్యాయ బృందం రాధ, సునీత, సౌమ్య, సౌజన్య, ప్రియాంక, సింధు, లావణ్య, ప్రేమలత, శైలజ, సంధ్య, భార్గవి, మహిళ తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా శుభ్రత కార్యక్రమం

**సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో**

**ఎల్కతుర్తి, మార్చి 07 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వీరనారాయణపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం విస్తృత శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం, అంగన్వాడీ కేంద్రం, హెల్త్ సెంటర్, పాఠశాల మరియు హనుమాన్ దేవాలయం పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,



వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొని చెత్తను తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం



ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను గ్రామంలో సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ శుభ్రత కార్యక్రమంలో గ్రామ ప్రజలు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు సత్వర చర్యలు.

**సర్పంచ్ మునగపాటి నవీన్.**

**మహేశ్వరం, మార్చి 7, జనసముద్రం న్యూస్:**

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు సత్వర చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ మునగపాటి నవీన్ తెలిపారు. శనివారం 8వ వార్డులో మార్కెట్ కమిటీ వద్ద నూతన బోర్ మోటార్ సెట్ పంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేయడం జరుగుతుందని



అన్నారు. గ్రామంలో పెండింగ్ పనులను దశలవారీగా చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోరల రమేష్ వార్డు సభ్యులు టింగ్లీ కర్ బేబీ, సునీత, ఆవుల కాడి కిష్టమ్మ, సంజీవ, షేక్ ఆజాం, కాడమోని స్వాతి, కాకి పరమేష్, శ్రీశైలం, వీరి బాబు, స్వప్న, రుకేష్, చంద్రమౌళి మాజీ ఎంపిటిసి సుదర్శన్ యాదవ్, నాయకులు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, కడమోని ప్రభాకర్, కృష్ణ పంచాయతీ కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

# మహిళా సంఘం భవనం కోసం భూమి పూజ

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మార్చ్ 07**

ఇ రోజు ఉదయం కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామంలో మహిళ సంఘం భవనం కోసం భూమి పూజ చేసిన తుర్కలపల్లి గ్రామ సర్పంచ్ లత శేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ మహిళా సంఘం భవనం మా గ్రామానికి ఇచ్చిందుకు ప్రభుత్వానికి ,కల్వకుర్తి ఎమ్మెల్యే గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ఇ కార్య క్రమంలో ఉప సర్పంచ్ రామచంద్రమ్మ వార్డ్ మెంబర్ శివప్రసాద్ మొగులాల్, నీలమ్మ భవన నిర్మాణ కోసం భూమి గ్రామ పంచాయతీ కి ఉచితంగా పంపిణీ చేసిన వంగూర్ బ్రదర్స్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఇ కార్య కార్యక్రమం లో కల్వకుర్తి ఏయి గారు వార్డ్ సభ్యులు మొగులాల్ శివప్రసాద్ నీలమ్మ , వెంకటయ్య మరియు యువజన కాంగ్రెస్ నాయకులు అన్వర్ పాషా మట్ట కృష్ణాయ వెంకటయ్య మరియు గ్రామ ప్రజలు గ్రామ గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబంది తదితరులు పాల్గొనారు



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

**---జిల్లా కలెక్టర్ కె హైమావతి**

**జన సముద్రం న్యూస్ కోహెడ మార్చి 7: ( కోహెడ ప్రసాదరావు)**

జిల్లాలో గర్భస్థ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరగాలని, రోగులకు ఓపికగా మెరుగైన వైద్యం అందిస్తూ వారికి భరోసా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు.

చేర్యాల పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక ఆరోగ్య కేంద్రం లోపల అన్ని గదులు తనికి చేశారు. ఇప్పటివరకు ఎంత ఓపి చూశారని మెడికల్ ఆఫీసర్ ఆరా తీశారు.

వైద్య పరికరాలు మందులు సమకూర్చుకుని రోగులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు.

మెడికల్ ఆఫీసర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు సమయవేళలు పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

ఓపి వార్డు మరియు గర్భస్థ మహిళల వార్డులలో



మహిళలతో మాట్లాడారు. ఆసుపత్రిలో వైద్యం ఎలా ఉంది డాక్టర్లు ఎలా చూస్తున్నారు అని అడగ్గా బాగానే ఉందని డాక్టర్లు నర్సులు బాగా రెస్పాండ్ అవుతున్నారని రోగులు కలెక్టర్ కి తెలిపారు. పట్టణ పరిధిలోని గ్రామాల్లోని గర్భస్థ మహిళల ఆరోగ్య స్థితి గతులను పర్యవేక్షణ చెయ్యాలని ప్రతి గర్భిణీ ప్రభుత్వ దవాఖానలో ప్రసవం చేసుకోవాలని ప్రైవేట్ ఆసుపత్రికి ఒక్క మహిళ కూడా వెళ్లకుండా పని చెయ్యాలని మెడికల్ ఆఫీసర్ మరియు ఏ ఎన్ ఎం లను ఆదేశించారు.

అన్ని జిల్లా జనరల్ ఆసుపత్రులలో అన్ని సదుపాయాలు కల్పించాలని ఎక్కడ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ డాక్టర్ మరియు సిబ్బంది పైన యాక్షన్ తీసుకోవాల్సిందిగా డిఎంఅండ్ఎచ్ఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు.

# మృతిని కుటుంబానికి హనుమాన్ దేవాలయం నుండి ఆర్థిక సహాయం

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

గత కొన్ని సంవత్సరాలుగా మన హనుమాన్ దేవాలయాన్ని ప్రతి రోజు పరిశుభ్రంగా ఉంచుతూ సేవలు అందించిన లండం పోషయ్య . ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో గ్రామంలో విషాదం నెలకొంది. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపిన హనుమాన్ దేవాలయం కమిటీ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయం తరపున తల్లోజు ఆచారి. రూ. 20,000లను లండం పోషయ్య. కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా కూటుంబాన్ని అన్ని విధాలుగా మీకు అండగా ఉంటామని .తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ



పెద్దలు,మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ సింగ్, విజయ్ కృష్ణ, కౌన్సిలర్ ప్రశాంత్, నిరంజన్, వెంకటయ్య,మహేష్ బీజెపి పార్టీ సినియర్ లీడర్ పంచ మల్లయ్య, అల్లాజీ, రవిగౌడ్, రవిరాథోడ్, సిరి, వంశీ, అనంద్, టిల్లు యాదవ్, సాయి, తదితరులు పాల్గోన్నారు.

# ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెలే కసిరెడ్డి

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం మన ఆమనగల్లు మున్సిపల్ లోని 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్ ని ప్రజా ప్రతినిధులతో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించిన కల్వకుర్తి శాసనసభ్యులు గౌరవ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పనులను వేగవంతంగా చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్, వైస్,



చైర్మన్ మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మున్సిపల్ అధ్యక్షులు తదితరులు పాల్గోన్నారు.

# ఆలయ నిర్మాణానికి రూ.50,000 విరాళం

**వెల్దండ,మార్చి,08(జనసముద్రం న్యూస్)**

మండల పరిధిలోని చేర్కూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి శనివారం చేర్కూర్ గ్రామానికి చెందిన చెన్నారం చంద్రమౌళి 50,000/- రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,సందీప్, శశిధర్, వీణ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు



# శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు .

## ప్రతి ఆదివారం దివ్య క్షేత్రం భద్రాద్రిలో నిర్వహిస్తున్న గోదావరి హారతి.

## వారశీవారానికి పెరుగుతున్న భక్తజనం.

**జనసముద్రం న్యూస్ మార్చ్ 7 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారి చొరవతో స్థానికులు,భక్తులు, అధికారుల సహాయంతో ప్రతి ఆదివారం దివ్య క్షేత్రం భద్రాచలం లో నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమం ప్రతివారం భక్తుల సంఖ్యపెరుగుతుండడంతో నిర్వాహకులు సంతృప్తి చెందుతున్నారు. పాల్గుణ బహుళ పంచమిఆది వారం గోదావరి నది స్నాన ఘట్టాలవద్ద మార్చి 8వ తేదీ సాయంత్రం 6.00 గంటల నుండి గోదావరి నదీ హారతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కావున గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసీతారామానుగ్రహంతో గోదావరి మాత శుభాశీస్సులు పొందగల రని పురోహిత సంఘం అధ్యక్షులు రామావఝుల. రవికుమార్ తెలిపారు. వైజాగ్ కు చెందిన హరిత, రాంమ్మోహన్ దంపతులు గోదావరి హారతి సందర్భంగా ప్రసాదం సమర్పించారు.





# స్త్రీశక్తికి వందనం

**(అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా) ఆది నుండి ఆధునిక యుగం వరకు సాగిన మహిళా ప్రస్థానం....**

జన సముద్రం న్యూస్, మార్చి 7,



భద్రాచలం మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్యదేవో భవ అని ముందుగా మాతృమూర్తికి ఉన్నతమైన స్థానం కల్పించింది భారతీయ సమాజం, పిల్లలను కని పెందడంలో అమెకి సాటి ఎవరూ రారు. నైతిక, మానవత విలువలు నేర్పుతూ తన పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతుంది. పురాణ కాలం నుండి నేటి ఆధునిక కాలం వరకు ఎంతో మంది గొప్ప పనితలున్నారు.శ్రీరాముడిని ఆదర్శ పురుషునిగా మలచిన కౌసల్య, శ్రీకృష్ణున్ని జగద్గురువుగా ఎదిగేలా చేసిన యశోద, శివాజీని ఛత్రపతిగా చేసిన జిజాబాయి, రాజ్యాంగ నిర్మాతగా డా॥బిఆర్ అంబేద్కర్ను మలిచిన భీమాచాయి. ఇందిరాగాంధీని శక్తివంతమైన మహిళగా తయారయ్యేలా తోడ్పాటును అందించిన కమల నెహ్రూ ఇలా ఎన్నో ఉదాహరణలు మన కళ్ళ ముందు నిలుస్తాయి.పురాణ, ఇతిహాసాలలో మహిళలకు అత్యున్నత స్థానం, విశిష్ట పాత్రలు ఉన్నాయి. సృష్టి స్థితి, లయలలో శక్తులుగా పతివ్రతలుగా, విజ్ఞాన వంతులుగా, ధర్మ రక్షకులుగా సీత, సావిత్రి, అనసూయ, ద్రౌపతి వంటి పాత్రలు ఆదర్శంగా నిలుస్తాయి.పతిభక్తి, త్యాగం, దైవం మరియు ధర్మనిరతి వంటి గుణాలకు వాడు ప్రతీకలుగా వర్ణించబడ్డారు.సీతాదేవి (రామాయణం): త్యాగం, సహనం మరియు పతివ్రత ధర్మానికి నిలువెత్తు రూపం.ద్రౌపతి (మహాభారతం): ఆత్మగౌరవం, ధర్మం కోసం పోరాడే ధీర వనిత.సావిత్రి: పతిభక్తితో యముడిని మెప్పించి మరణించిన భర్తను తిరిగి బ్రతికించుకున్న మహిళ.అనసూయ త్రిమూర్తులను శిశువులుగా మార్చినంకటి పతివ్రత, పతివ్రత ధర్మం కలిగిన మహిళా సాధ్వికుంతి: ధైర్యం, రాజనీతిజ్ఞత మరియు త్యాగ నిరతి.శక్తి స్వరూపం మహిళలను శక్తి స్వరూపంగా ఇంటికి లక్ష్మీగా పురాణాలు కీర్తించాయి.పురాణాలలో ఈ మహిళల పాత్రలు నేటికీ ఆదర్శంతమైన జీవన విధానానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. రుగ్వేద కాలంలో మహిళలకు పురుషునితో సమాన హోదా ఇవ్వగా, మలివేద కాలంలో మహిళల పరిస్థితి దిగజారింది. వేద కాలంలో సుమారు 1800 600 బిసిజ) మహిళలు ఉన్నతమైన సామాజిక, విద్య మరియు మతపరమైన హటరీదాను కలిగి ఉండేవారు. వారు అక్షరాస్యులుగా, జ్ఞానులుగా వాడవాపటిమను కలిగి ఉండటమే కాకుండా యజ్ఞ యాగాదులలో, పిత్రార్జిత ఆస్తి హక్కులతో పురుషులతో సమానంగా భాగస్వాములుగా ఉండేవారు. గార్గ, లోపాముద్ర వంటి ఋషికలు వేద మంత్రాలను దర్శించారు.భారతదేశంలో మహిళలు: కొన్ని శతాబ్దాలుగా భారతదేశంలో మహిళల పాత్ర అనేక మార్పులకు లోనవుతూ వచ్చింది. ప్రాచీన కాలంలో పురుషులతో సమాన స్థాయి కలిగివున్న భారతీయ మహిళలు మధ్యయుగంలో అథమ స్థాయికి అణచివేయబడ్డారు.అనేక మంది సంఘ సంస్కర్తలు తిరిగి వారి సమాన హక్కుల సాధన కోసం కృషి చేశారు. అనేక మంది స్త్రీలు వివిధ రంగాలలో మొట్ట మొదటిసారిగా అడుగు పెట్టడానికి వారు భారీ మూల్యాన్ని చెల్లించుకున్నారు. ఈనాడు మహిళలు తమకు నచ్చిన రంగాలలో రాణించడానికి ఆనాటి స్త్రీ మూర్తులు మార్గం సుగమం చేశారు. సమాజం స్త్రీలపై విధించిన ఆంక్షలను అడ్డంకులు దాటుకుని వారు. కోరుకున్న రంగాలలో స్థిరపడ్డారు. ఝాన్సీలక్ష్మీభాయి, రాణి రుద్రమదేవి, రాణి దుర్గావతి, రజియా సుల్తానా, సావిత్రభాయి పూలే మొదలగువారు స్త్రీలకు మార్గదర్శకులుగా, ఆదర్శంగా నిలిచారు. మొదటితరం డాక్టర్లు, న్యాయవాదులు, ఇంజనీర్లు, క్రీడాకారులు, పోలీస్ అధికారిణులు ఇలా ప్రతి రంగాలలో ముందడుగు వేసి నేటి మహిళలకు వివిధ రంగాలలో ప్రవేశానికి మార్గం సుగమం చేశారు. ఆధునిక భారతదేశంలో మహిళలు ఆధునిక భారతదేశంలో మహిళలు అత్యున్నత శాఖధాలను చేరుకుంటున్నారు. దేశ రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, లోకసభావతి, ప్రతిపక్ష నాయకురాలు వంటి అత్యున్నత పదవులను అలంకరించారు. ఇటీవల భారతదేశ రాష్ట్రపతులుగా మహిళలు నియమింపబడ్డారు. యం.ఎస్. సుబ్బలక్ష్మి, గంగుబాయి హంగల్, లతా మంగేష్కర్ వంటి గాయనీమణులు, ఐశ్వర్యా రాయ్ వంటి నటీమణులు, పయోలి ఎక్సప్రెస్ గా పేరు గాంచిన పిటి ఉష, జె.జె.శోభ(అథ్లెటిక్స్) కుంజు రాణిదేవి, కరుణం మల్లేశ్వరి (వెయిట్ లిఫ్టింగ్), దయానా ఎదుల్జీ, మిథాలీరాజ్ (క్రికెట్), కోనేరు హంపి(వెన్), సానియా మీర్జా (టెన్నీస్), సైనా నెహ్వాల్, పి.వి. సింధు (బ్యాట్మింటన్), సరోజిని నాయుడు నైటింగిల్ ఆఫ్ ఇండియా, శోభాధే, అరుంధతిరాయ్, అనితా దేశాయ్ వంటి వారు సాహిత్యంలో రచయిత్రులు, కవయిత్రులు, కథారచయిత్రులుగా ప్రసిద్ధి చెందారు.కల్పనా చాల్లా, అంజుచడ్డా. ఆషామధుల్, జితేందర్ కౌర్, అరోరా వంటి వారు శాస్త్ర, సాంకేతిక రంగాలలో వెలుగొందుతున్నారు. స్వాతంత్ర్యం అనంతరం భారత రాజ్యాంగం 1950 సంస్థలో మహిళలకు ఎలాంటి పోరాటాలు లేకుండానే ఓటు హక్కును ఇవ్వడం జరిగింది. పాశ్చాత్య దేశాలలో ఎంతో పోరాటం చేస్తే కానీ వారికి ఓటు హక్కు లభించలేదు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న విధానాలు:“యత్ర నార్యస్తు పూజ్యంతే రమాంతే తత్రదేవతా” అంటే స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడే దేవతలు కొలువై ఉంటారని అర్థం. మన భారతీయ సంస్కృతిలో మహిళలకు ఎంతోన్నతమైన స్థానం కల్పించబడింది. ప్రభుత్వాలు కూడా ఆ దిశగా కృషి చేస్తున్నాయి.మహిళల కోసం వివిధ రంగాలలో 33% రిజర్వేషన్ కల్పించింది. వరకట్న నిషేన చట్టం- 1961, హిందూ వివాహ చట్టం-1966, సమాన వేతన చట్టం-1966, స్త్రీలకు రాజకీయ హక్కులు - 1962,నిర్భయ చట్టం-2013, దిశా చట్టం-2019 మొదలగు చట్టాలు వేసినప్పటికీ ఇంతా మహిళలపై అత్యావాదాలు, దాడులు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.. ఇప్పటికైనా ప్రభుత్వాలు, సామాజిక అవగాహన కల్పించి మహిళల భద్రత, అభివృద్ధికి దోహదవడాలి.విద్య మహిళలకు హక్కులను, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ఈనాడు ఉన్నత విద్య, ఉద్యోగాలలో మహిళల శాతం గణనీయంగా పెరిగినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో చాలా మంది మహిళలు నిరక్ష్యరాస్యులుగానే ఉన్నారు. మహిళలందరూ విద్య ద్వారానే విజ్ఞానాన్ని సాధించి అన్ని రంగాల సంపూర్ణ అభివృద్ధి సాధించినప్పుడే మహిళా సాధికారత సాధ్యపడుతుంది. దేశాభివృద్ధిలో భాగస్వాములై “ఆకాశంలో సగం అన్నింటా మనం” అనే మాట సాకారం అవుతుంది.(మార్చి 6, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా)రచన : ఎస్. రాజ్యలక్ష్మి తెలుగు ఉపాధ్యాయురాలు MA(T) MA(P), BEd, SET, NET

## వల్భాపూర్ జడ్‌పీహెచ్ఎస్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా

**సర్పంచ్ పొనుగోటి శ్వేత శ్రీనివాస్ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని**

ఎల్కతుర్తి మార్చి 07 జనసముద్రం





హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధా నోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పొనుగోటి శ్వేత శ్రీనివాస్ హాజరై మహిళా ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నీరజ, మధ్యాహ్న భోజన కార్మికులు శంకరమ్మ, అమ్మక్కలను శాలువాలతో సన్మానించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పొనుగోటి శ్వేత శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. “అవనిలో సగం, ఆకాశంలో సగం ఉన్న మహిళలు అవకాశాలలో కూడా సగం భాగస్వామ్యం పొందాలి” అని పేర్కొన్నారు. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలలో మహిళలు ఉద్యోగ, రాజకీయ, శాస్త్ర సాంకేతిక, ఆర్థిక, అంతరిక్ష, రక్షణ రంగాలలో తమ ప్రతిభను చాటుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రాతినిధ్యం కనిపించడం లేదని తెలిపారు.

మహిళల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తీసుకువచ్చాయని, వాటిని కఠినంగా అమలు చేయాలని కోరారు. గృహహింస, లైంగిక దాడి వంటి సంఘటనలపై చట్టం కఠినంగా వ్యవహరించాలని సూచించారు.రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి, సావిత్రిబాయి పూలే, కెప్టెన్ లక్ష్మీ సహగల్, సరోజినీ నాయుడు, ఇందిరా గాంధీ, కిరణ్ బేడీ, కల్పనా చావ్లా, సునీతా విలియమ్స్, పీటీ ఉష, కరణం మల్లీశ్వరి, మిథాలి రాజ్, చందా కొచ్చర్ వంటి ప్రముఖ మహిళల జీవితాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినులు తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట సుహాసిని, పద్మలత, రమాదేవి, కళ్యాణి, శోభారాణి, అఖిల, శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సహజ వ్యవసాయానికి ప్రోత్సాహం -- “మా తోట”కు హార్టికల్చర్ డైరెక్టర్ ప్రశంసలు

జన సముద్రం న్యూస్ మార్చి 7 భద్రాచలం :




హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హార్టికల్చర్ డైరెక్టర్- ఖమ్మం--భద్రాద్రి జిల్లాలో సహజ వ్యవసాయం అభివృద్ధికి తోడ్పడే ఉత్తమ వ్యవసాయ సాధనాలను “మా తోట”కు చెందిన సదాశివరావు కు అందజేశారు. ఈ సందర్భంగా మామిడి మరియు ఉసిరి పండ్లను కూడా అందించారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ (చీూదీూ=ణ) సంస్థ చేపడుతున్న సహజ వ్యవసాయ కార్యకలాపాలను హార్టికల్చర్ డైరెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. రైతులు సహజ వ్యవసాయం వైపు మరింతగా ముందుకు రావడం ఆనందదాయకమని ఆమె పేర్కొన్నారు.అదేవిధంగా, భవిష్యత్తులో ఖమ్మం--భద్రాద్రి జిల్లాలో జరుగుతున్న “మా తోట” సహజ వ్యవసాయ కార్యక్రమాలను స్వయంగా సందర్శించి పరిశీలిస్తానని హార్టికల్చర్ డైరెక్టర్ హామీ ఇచ్చారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

జనసముద్రం న్యూస్ మార్చి 8 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్

**జూనియర్ సివిల్ జడ్జి అయేషా సరిన...**



హుజూర్ నగర్ :- సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని హుజూర్నగర్ జూనియర్ సివిల్ జడ్జి అయేషా సరిన కోరారు. శనివారం పట్టణంలోని జీవీపీ ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు అట్లూరి మంజుల, దొంతి రెడ్డి పద్మ, కోలా ఉదయభాను, అమరబోయిన ఊహ కల్వకుంట్ల మాధవి అమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా న్యాయమూర్తి అయేషా సరిన, మార్కెట్ చైర్మన్ రాధిక, తాసిల్దార్ బండ కవిత,
ఎంపీఓ లావణ్య,లకు ఆత్మీయ సన్మానం చేశారు.

ఈ సందర్భంగా న్యాయమూర్తి అయేషా మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో మహిళలకు ప్రత్యేక చట్టాలు కలిగి ఉన్నాయని అన్నారు మహిళలకు సమాన న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలలో పనిచేస్తున్న మహిళలకు వేధింపులకు గురైతే వారు భారత రాజ్యాంగంలోని చట్టాలను ఉపయోగించుకోవచ్చు అని సూచించారు. విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలలో మహిళలు ముందుండాలని పిలుపునిచ్చారు. కుటుంబ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో మహిళల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. మహిళా సాధికారతకు కృషి చేయాలని అన్నారు. మహిళలు చదువుకొని ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. ఎంతోమంది మహిళలు రాజకీయాలలో తనదైన ముద్ర వేసి ప్రతిభను చాటుతున్నారని అభినందించారు మహిళా దినోత్సవం సందర్భంగా వారిని అభినందించారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ రావు కమిషనర్ శ్రీనివాసు కౌన్సిలర్లు సంపత్ రెడ్డి,జ్యోతి, లలిత, నాగలక్ష్మి, కామేశ్వరి, ధనమ్మ, సావిత్రి, భద్రమ్మ, సుజాత,వెంకటరెడ్డి, కవిత,సంధ్య,బాబురావు, సతీషు, విజయ, ప్రసాదు, చందు, పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు, జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు,





జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 7:

ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు అన్నారు, జైపూర్ ఏసిపి ఏ. వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ చెన్నూర్ ఇసుక క్వారీ నుండి 04-03-2026 తేదీన ఆన్లైన్ డెలివరీ ఇసుక ఆర్డర్ తీసుకొని, నిర్ణీత గడువు ముగిసిన తర్వాత 05-03-2026 రోజున ఇసుక ను అక్రమంగా రవాణా చేస్తున్న పదిమంది లారీ డ్రైవర్ల మీద కేసు నమోదు చేయడం జరిగిందని, నిర్ణీత తేదీ ఇసుక డెలివరీ అడ్రస్ వద్దకు సరఫరా చేయకుండా, ఇతర ప్రాంతాలలో అన్లోడ్ చేయడానికి ప్రయత్నిస్తున్న సందర్భంలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద సీట్ చేయడం జరిగిందని, లారీ డ్రైవర్లను విచారించగా వారు తమ వాహన యజమానుల ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలోని వెంగంపేటకు వెళ్లకుండా, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద, ఇసుకను అన్లోడ్ చేస్తే ఎక్కువ ధర వస్తుందని ఇక్కడికి తీసుకుని వచ్చినట్లు, దీనిపై చెన్నూర్ ఇసుక క్వారీ ఇంచార్జ్ బెల్లంకొండ భార్గవ్ రావు, జైపూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి సంబంధిత లారీ డ్రైవర్లు, యజమానులపై తప్పుడు సమాచారంతో ఇసుకను లోడ్ చేసుకొని ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించేలా, అలాగే ఇతర ప్రాంతాలలో విక్రయించడానికి ప్రయత్నించినట్లు ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి లారీలను సీజ్ చేసినట్టు లారీ ల యొక్క వివరాలు (1)TG-36-T-2555,(2)TS02-UD-4599,(3)TS-02-UD-4545,(4)TG-08-U-9368,(5)TS-02-UD-9945,(6)TG-22-T-2368,(7)TG-08-T-9918,(8)TG-02-T-1999,(9)TG-02-UD-4554,(10)TS-31-T-3456, ఇట్టి లారీలపై కేసు నమోదు చేయడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇసుకను అక్రమంగా, రవాణా చేయడం లేదా, డెలివరీ చేయాల్సిన ప్రదేశంలో కాకుండా ఇతర ప్రాంతాల్లో అన్లోడ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

మెదక్/ కొల్చారం, మార్చ్ 07( జనసముద్రం న్యూస్):-






తుక్కాపూర్, ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా బాయికాడి భానుతేజ, ఉపాధ్యాయులుగా సంతోష్, దీపిక, రేశ్వంత్, కృష్ణవేణి,నవ్యశ్రీ వ్యవహరించారు. వీరిలో ప్రతిభ కనబరచిన వారికి, ఉపాధ్యాయ బృందం అభినందించి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్, ఉపాధ్యాయురాలు ప్రమీల వారికి బహుమతులు అందజేశారు..

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో శ్రామిక మహిళల ఉపాధి రక్షణకై ఉద్యమిద్దాం.

**ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ నాయకురాలు వి.సంధ్య .**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చి**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక నలంద డిగ్రీ కళాశాల సెమినార్ హాల్లో ప్రగశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు తిరుపతమ్మ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ పిలుపులో భాగంగా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు జాతీయ నాయకురాలు వి.సంధ్య గారు హాజరై మాట్లాడుతూ ... కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి దాని స్థానంలో విబి గ్రామజీ పథకం తీసుకురావడం అంటే శ్రామిక మహిళల ఉపాధిని తొలగించే కుట్రలో భాగమే అన్నారు. హిందుత్వ, పితృస్వామ్య దాడులను మనువాద ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిద్దామన్నారు. హిందుత్వ ఫాసిస్టు పాలకులు మహిళల స్వేచ్ఛపై చేసే అన్ని రకాల దాడులకు వ్యతిరేకంగా మన స్వరం వినిపించాలన్నారు. మన ప్రేమ, మన చదువు, మన జీవితం మనమే నిర్ణయించుకుందాం! విద్యా ప్రైవేటీకరణ, కాంట్రాక్టు ఉద్యోగాలు, ఎంపిక హక్కును కత్తిరించే చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుదామని తెలిపారు. పితృస్వామ్య దాడులకు తలవంచం అని ప్రకటిద్దాం! మన అణచివేతను బలపరిచే, సంకెళ్ళు వేసే అన్ని చర్యలకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలుద్దామని పిలుపు నిచ్చారు. బ్రాహ్మణీయ హిందుత్వానికి, కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా గళం విప్పుదాం అని తెలిపారు. మనువాద కట్టుబాట్లను ఛేదిద్దాం మన హక్కుల కోసం, మన స్వేచ్ఛ కోసం ఐక్యంగా పోరాడుదామనీ మన జీవితాలపై నిర్ణయం -- మనకే హక్కు అని నినదిద్దాం అన్నారు. పితృస్వామ్యానికి, హిందూత్వ ఫాసిజానికి, మద్యం వ్యసనానికి, రాజ్యహింసకు వ్యతిరేకంగా మహిళల ఐక్య పోరాటాలు నిర్వహించి, పోలీస్ దౌర్జన్యాలు, అక్రమ అరెస్టులు నిలిపివేయాలనీ, వలస కూలీ మహిళలకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య రక్షణ కల్పించాలనీ, "లవ్ జిహాద్" వంటి మత



వ్యతిరేక, మహిళా వ్యతిరేక ప్రచారాలను నిషేధించాలనీ, మహిళా కార్యకర్తలపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలనీ, బెల్టు షాపులు మూసివేయాలనీ, మద్యం విక్రయాలపై నియంత్రణ పెట్టాలని,గ్రామస్థాయిలో మహిళలకు నియంత్రణ హక్కు కలిగిన కమిటీలు ఏర్పాటు చేయాలనీ,మన జీవితాలపై నిర్ణయం మనకే హక్కు అని నినదిద్దామని అన్నారు.

పాలకవర్గాలు క్రూరమైన నిర్భంధాన్ని ప్రయోగించి, రాజ్య హింసతో గిరిజన, ఆదివాసీ, దళిత, పెద మహిళలపై ఉక్కుపాదం మోపుతున్నారని,అటవీ ప్రాంతంలో ఉన్న విస్తారమైన ఖనిజ సంపదను, పారిశ్రామిక వేత్తలకు దోచిపెట్టటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటిపడుతున్నాయన్నారు. ఆదివాసుల అణచివేతకు భారత పాలకులు యుద్ధం ప్రకటించారని, అందుకోసం సరిహద్దు భద్రతా దళాలతోపాటు లక్షల మంది సాయుధ బలగాలను అడవుల్లోకి దించి మారణహోమం సృష్టిస్తున్నారని , భారత పౌరులుగా, ములవాసులుగా కనీస జీవనం కూడా గడపలేని స్థితిలో ప్రాథమిక హక్కులు కూడా కోల్పోతున్నారన్నారు.ఆదివాసి మహిళలపై సైన్యం చేసే దాడులలో సామూహిక అత్యాచారాలు కోకొల్లలుగా జరుగుతున్నాయని, వెలుగులోకి రానివి ఎన్నో వున్నాయని, ఆదివాసులు దినదిన గండంగా తుపాకీ నీడలో జీవనం కొనసాగిస్తున్నారన్నారు.

మహిళా హక్కుల గురించి గొంతెత్తితే అక్రమ కేసులు బనాయిస్తున్నారని, మౌన దీక్షలకు సైతం కేసులు పెడుతున్నారని, హిందూత్వ కవాతుల పేరుతో మతపరమైన అల్లర్లు సృష్టించి, భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. యువతులను 'సంస్కృతి, సంప్రదాయాలు' పేరుతో నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సోషల్ మీడియా మాధ్యమాల్లో పెయిడ్ గ్యాంగులను దించి వేధింపులకు గురిచేస్తున్నారని విచ్చలవిడిగా ట్రోలింగులకు పాల్పడుతున్నారన్నారు.

తెలంగాణ ప్రభుత్వం మద్యం గ్రామ గ్రామాన విచ్చలవిడిగా సరఫరా చేయిస్తోంది, ప్రజల జేబులు కొల్లగొట్టి ఖజానా నింపుకుంటున్నదని, స్త్రీలపై జరిగే కుటుంబ హింసకు, దాడులకు ప్రధానంగా మద్యం, గంజాయి కారణమవుతున్నదని , మద్యం అమ్మకాల్లో 'దేశం'లోనే ముందుండి తెలంగాణా పేరు పొందుతూ పెద్ద ఎత్తున జరుగుతున్న కుటుంబ విధ్వంసంలో (14 లక్షల వితంతువులతో) ముందు భాగాన నిలిచిందన్నారు. మద్యం అమ్మకాల్లో రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఆదాయం ఏటా రూ.10,880 కోట్లు ఉండగా ఇప్పుడు అది రూ.34,000 వేల కోట్లకు పైగా దాటిందని, దీన్ని బట్టి ఒక్కో కుటుంబం నుంచి సగటున ప్రభుత్వానికి 50 వేల రూపాయల ఆదాయం సమకూరుతోందని, ఇది ఆయా కుటుంబాల్లో పెంచే తీవ్ర సంక్షోభం,జీవన విధ్వంసం. సంక్షేమ పథకాలకు డబ్బు మద్యం అమ్మకాల ద్వారానే సమకూరుతోందని చెప్పుకోవడం అంటే ప్రజల బలహీనతలను సొమ్ము చేసుకుంటే తప్ప ఖజానాకు దిక్కులేదని చెప్పడమేనన్నారు.. మద్యం ద్వారా ఆదాయం సంపాదించడమే లక్ష్యంగా ఉన్న ప్రభుత్వం మహిళల బతుకులను బలి తీసుకుంటోందని,మహిళల జీవితాలను, కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తూ, హింసను పెంచి పోషించే మద్యాన్ని నియంత్రించాలని, గ్రామ గ్రామాన నడుస్తున్న బెల్టుషాపులు, నిర్బంధ మద్యం విక్రయ కేంద్రాలు రద్దు చేయాలనీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారానికి మహిళాలోకం గళం ఎత్తాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఊకె పద్మ, రాష్ట్ర, జిల్లా నాయకురాలు నర్సక్క, చిన్నం లక్ష్మి, తుడుము అనురాధ, కృష్ణవేణి, ఎండి కవిత, బొల్లం సోమక్క, శివారపు శారద, మంద పద్మ, సామ రజిత, మునితా, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు ఫ్రూట్ సలాడ్ తయారీపై వర్క్‌షాప్,





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 7:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో ఈకో క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రూట్ సలాడ్ తయారీపై శనివారం రోజున వర్క్‌షాప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా. ఎస్. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఈకో క్లబ్ ఇన్‌చార్జ్ జాడి మహేష్ కుమార్ సమన్వయం చేశారు.వర్క్‌షాప్‌లో సుమారు 25 మంది విద్యార్థులు నమోదు చేసుకుని చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఫ్రూట్ సలాడ్ తయారీ విధానం, పండ్లను ఆరోగ్యకరంగా వినియోగించే పద్ధతులు మరియు శుభ్రత ప్రమాణాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఈకో క్లబ్ ఇన్‌చార్జ్ జాడి మహేష్ కుమార్ మాట్లాడుతూ, ఫ్రూట్ సలాడ్ తయారీ ద్వారా ఆరోగ్య ప్రయోజనాలు మాత్రమే కాకుండా ఉపాధి అవకాశాలు కూడా పొందవచ్చని విద్యార్థులకు వివరించారు. చిన్న స్థాయిలో వ్యాపారంగా కూడా దీనిని ప్రారంభించి ఆదాయం పొందవచ్చని సూచించారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గులాం రసూల్, కరుణాకర్, రాజు మోరే పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. కార్యక్రమం విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెంపొందించడానికి మరియు స్వయం ఉపాధిపై అవగాహన కల్పించడానికి ఉపయుక్తంగా నిలిచింది.

# కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

**బిళ్ళ కంటి సూర్యం సిపిఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చ్ 7**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న పదవ వర్ధంతి సందర్భంగా నేడు బయ్యారం మండల కేంద్రంలోని సిపిఎంఎల్ మాస్టర్ ఆఫీస్ ముందు పోస్ట్ ఆఫీస్ చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి మండల కార్యదర్శి కామ్రేడ్ సూర్య మాట్లాడుతూ అజ్ఞాత శూరుడు భారత విప్లవద్యమ నిర్మాత కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ పదవ వర్ధంతి సభ హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 1726 ఉదయం 10 గంటలకు ఉంటుందని ఈ వర్ధంతి సభలో ఫాసిజం ప్రజాస్వామిక పోరాటం అనే అంశంపై కామ్రేడ్ పరకాల ప్రభాకర్ మాట్లాడతారని భారతదేశం ఉత్పత్తి విధానం నేటి పరిస్థితి ప్రముఖ శాస్త్రవేత్త వి వి రమణ రావు ప్రసంగిస్తారని ప్రస్తుత ప్రపంచం యుద్ధ వాతావరణం అనే అంశంపై సిపిఎంఎల్ మాస్ లేని రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రంగారావు ప్రసంగి ప్రసంగాలు ఉంటాయని అదేవిధంగా కామ్రేడ్ రవి అన్న జీవిత చరిత్ర ప్రసంగాలు ఉంటాయని అన్నారు కామ్రేడ్ రవి 50 ఏళ్ల అన్న అజ్ఞాత జీవితం విద్యార్థి ఉద్యమం నుండి అడవి బాట సాయుధ దళపతిగా నిర్మాణ కర్తగా సైతాన్దిక అవగాహన ఆచరణ కృషితో మెలవించి సాన పట్టిన విప్లవ జీవితం కామ్రేడ్ రవన్నది అన్నారు మైదానంలో విప్లవద్యమ నిర్మాణం సాధ్యం కాదన్న మైదానంలో గ్రామాలను విప్లవ కేంద్రంగా నిర్మించి కృషి చేశాడని అన్నారు గోదారిలో ఏ పరివాహక ప్రాంతంలో లక్షలాది ఎకరాలు భూమిని ప్రజలకు పంచి పెట్టాడని ప్రజా సమస్యలపై ప్రజల ఆయుధంగా ఉపయోగించి పోరాటం నిర్వహించిన చరిత్ర కామ్రేడ్ రవన్నదని అన్నారు జీవితం ప్రజా ఉద్యమం అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు పూజారి లచ్చయ్య గుర్రం పూర్ణ ఎస్ కే జానీ జల్లి వెంకన్న

## అట్లూరి మంజుల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ ఘన సన్మానం

**జన సముద్రం న్యూస్ మార్చి 8 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవి**

నూతనంగా ఎన్నుకోబడిన చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగంలో రాణించాలి సమాజంలో ప్రతి ఒక్క అమ్మాయి ఉన్నత చదువు చదవటంతో పాటు అన్నిరంగంలో రాణించాలని మున్సిపల్ చైర్మన్ అన్నారు అంతర్జాతీయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఈ వేడుకలను వైస్ చైర్మన్ మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని మహిళలు లేకపోతే మానవ మనుగడ లేదు అన్నారు మీరు సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మున్సిపల్



కౌన్సిలర్ అట్లూరి మంజుల తంతి రెడ్డి పద్మ కోల ఉదయభాను అమరబోయిన ఊహ కల్వకుంట్ల మాధవి అమ్మ మహిళా దినోత్సవం సందర్భంగా న్యాయమూర్తి అయోష సరైన మార్కెట్ చైర్మన్ రాధిక తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 7, 2026:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 17, 31, 32, 33 వార్డులలో చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సంపత్, చైర్ పర్సన్ దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్ సత్యనారాయణ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో






కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, చిన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. 17వ వార్డులోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. అనంతరం రాంనగర్ ప్రాంతంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 7, 2026:**

ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, హాజరు పట్టికలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని



అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం మరలా ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, అదనపు గదులు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మార్చురీ గది



నిర్మాణ పనులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రి లోని రోగులతో మాట్లాడుతూ కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో హుండీ సొత్తు దొంగలించిన నిందితుని అరెస్ట్:

**మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 7**



మహబూబాబాద్ టౌన్.2026 జనవరి నెలలో మహబూబాబాద్ పట్టణంలోని రామాలయంలో జరిగిన హుండీ దొంగతనం ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన టౌన్ పోలీసులు నిందితుడైన అల్లి కార్తీక్, తండ్రి పేరు సైదులు, 21 సం,అయ్యగారిపల్లి గ్రామం, కురవి మండలం, మహబూబాబాద్ జిల్లా, ప్రస్తుత నివాసం ఆర్తి గార్డెన్, మహబూబాబాద్ అనే వ్యక్తిని గుర్తించి అరెస్ట్ చేయడం జరిగిందని, నిందితుడి వద్ద నుండి దొంగతనం చేసిన 4200/- డబ్బులో మిగిలిఉన్న రూ.2,000/- నగదును స్వాధీనం చేసుకుని నిందితుడిని కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించినారని ఇన్స్పెక్టర్ తెలిపారు. మరియు ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

# వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అన్నదానం విరాళాలు.

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.మార్చి.07.**



గుడివాడ పట్టణం పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శనివారం తలనీలాలు సమర్పించిన మరియు దూర ప్రాంత భక్తులకు నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమమునకు గుడివాడ పట్టణ వాస్తవ్యులు అక్కినేని నాగేశ్వరరావు కళాశాల రిటైర్ ఉపాధ్యాయులు శ్రీ కానుకొలను మధుసూదన రావు - వరలక్ష్మి దంపతులు రూ.20,000/- అక్షరాల 20వేల రూపాయల నగదు సొమ్మును శాశ్వత అన్నదాన పథకమునకు విరాళముగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ లింగం శివరామ ప్రసాద్ (చిట్టి బాబు ) మరియు ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ నిమ్మగడ్డ వెంకట కృష్ణారావు, శ్రీ చందు శ్రీనివాస్, శ్రీ జోగి సాంబశివరావు, శ్రీ పిచ్చేటి రాజేశ్వరరావు, శ్రీమతి వేదాంతం కృష్ణవేణి, శ్రీమతి పంతంగి హేమ, శ్రీ గూడపాటి సుజాత, శ్రీమతి కొడాలి విజయలక్ష్మి మరియు అర్చక స్వామి శ్రీ వేదాంతం అప్పలాచార్యులు చేతుల మీదుగా అందజేసి ఉన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలియజేసినారు. సదరు నగదు సొమ్మును శాశ్వత అన్నదాన పథకం కింద ఫిక్స్ డిపాజిట్ చేయబడునని, దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ స్వామి వారి శేష వస్త్రము ప్రసాదము అందజేసియున్నారు అని తెలియజేసినారు.

# నలంద స్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించిన టూ టౌన్ సీఐ హనీష్.




**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చి.07.**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ రోజు గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నలందస్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి గుడివాడ టూ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జే. ఆర్. కే.హనీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా విద్యార్థినుల కోసం వివిధ క్రీడా పోటీలు నిర్వహించగా, వాటిలో విజయం సాధించిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాలలో సేవలందిస్తున్న సీనియర్ మహిళా ఉపాధ్యాయులనుసన్మానించివారిసేవలనుప్రశంసించారు.

ఈ సందర్భంగా సీఐ. జె. ఆర్. కె హనీష్ మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించి వారి హక్కులు మరియు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థినులు చదువులోనూ, క్రీడలలోనూ ముందుకు రావాలని ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర దేవస్థానం అన్నదాన విరాళం.

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.మార్చి.07.**



గుడివాడ పట్టణం పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శనివారం తలనీలాలు సమర్పించిన మరియు దూర ప్రాంత భక్తులకు నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమమునకు గుడివాడ పట్టణ, నీలామహల్ రోడ్డు వాస్తవ్యులు శ్రీ తేలు రామారావు - మణి దంపతులు వారి మానవరాళ్లు. చి". దుర్గా సుదీక్షి, చి".వేద శ్రీ, చి". డాలీ ఇషితా, మరియు మనవడు చి". పావన్ త్రయాక్ష ల యొక్క మ్రొక్కుబడి చెల్లించు నిమిత్తం రూ.35,000/- అక్షరాల ముప్పై ఐదు వేల రూపాయలు నగదు సొమ్మును శాశ్వత అన్నదాన పథకమునకు విరాళముగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ లింగం శివరామ ప్రసాద్ (చిట్టి బాబు ) మరియు ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ నిమ్మగడ్డ వెంకట కృష్ణారావు,శ్రీ చందు శ్రీనివాస్, శ్రీ జోగి సాంబశివరావు, శ్రీ పిచ్చేటి రాజేశ్వరరావు, శ్రీమతి వేదాంతం కృష్ణవేణి, శ్రీమతి పంతంగి హేమ, శ్రీ గూడపాటి సుజాత, శ్రీమతి కొడాలి విజయలక్ష్మి మరియు అర్చక స్వామి శ్రీ వేదాంతం అప్పలాచార్యులు చేతుల మీదుగా అందజేసి ఉన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలియజేసినారు. సదరు నగదు సొమ్మును శాశ్వత అన్నదాన పథకం కింద ఫిక్స్ డిపాజిట్ చేయబడునని, దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ స్వామి వారి శేష వస్త్రము ప్రసాదము అందజేసియున్నారు అని తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో శ్రీ విజయ దుర్గ దేవస్థానం చైర్మన్ శ్రీ బోడబల్లా హరిబాబు మరియు దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం





**అర్ధవీడు మార్చి 7 (జన సముద్రం న్యూస్)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అర్ధవీడు గ్రామం కోడ్ నం.141,143 లోని అంగన్వాడీ కేంద్రంలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా తల్లులకు మహిళల హక్కులు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, వివక్ష నివారణ వంటి అంశాలపై వివరించారు.

మహిళలు తమ హక్కులను తెలుసుకొని సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు.

అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి మహిళల హక్కులు, సమానత్వం, విద్య మరియు ఆరోగ్యంపై ప్రజలకు సందేశాలు అందించారు.

మహిళలు తమ హక్కులను తెలుసుకొని వాటిని వినియోగించుకోవాలని, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పీవీ సుబ్బమ్మ, తిరుపతమ్మ, ఆయాలు మరియు తల్లులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా సాగిందని నిర్వాహకులు తెలిపారు.

# రైల్వేకోడూరు.. "విక్టరీ హై స్కూల్"... నందు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం..!!




**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చి 8 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గంలో ని రైల్వే కోడూరు పట్టణం స్థానిక విక్టరీ హైస్కూల్ నందు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమానికి విక్టరీ విద్యాసంస్థల అధినేతలు విక్టరీ రామకృష్ణారెడ్డి ప్రిన్సిపాల్, విక్టరీ నరసింహారెడ్డి కరస్పాండెంట్, ప్రధాన ఉపాధ్యాయులు షేక్ మహమ్మద్ హుస్సేన్, 10వ తరగతి ఇంచార్జ్ రాము, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అందరూ ఉన్న.. "యాచకునికి"..!! అంత్యక్రియలు నిర్వహించిన బోలా శంకర్ సేవా సమితి..

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 8 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని స్థానిక ఓ ప్రైవేట్ స్కూలు ఎదుట బందు వర్గం ఉన్నప్పటికీ యాచకుడిగా భిక్షాటన చేస్తూ పూట గడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్న ఓ యాచకుడు అనారోగ్యముతో తన ప్రస్థానాన్ని ముగించాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న భోళా శంకర్ సేవా సమితి అధ్యక్షులు మందల నాగేంద్ర తమ కమిటీ సభ్యులతో కలిసి యాచుకుని పార్థివ దేహానికి పోలీసులు మరియు పంచాయతీ సిబ్బంది సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం మృతుని బంధువులు వచ్చి మాకు ఎటువంటి సంబంధం లేదు అని చెప్పి వెళ్ళడంతో మానవత్వం ఎక్కడ ఉంది అంటూ స్థానికులు నివ్వెర పోయారు.

ఇవన్నీ పట్టించుకోకుండా మానవతా దృక్పథంతో పలు అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న మందల నాగేంద్ర తమ కమిటీ సభ్యులు రైల్వే



కోడూరు గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య శ్రామికులతో కలసి రైల్వే కోడూరు లోని స్మశాన వాటికలో హిందూ సంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు ముగించారు.

**ఈ సందర్భంగా మందల నాగేంద్ర మాట్లాడుతూ**

బోలా శంకర్ సేవా సమితి తరపున ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా అనాధలకు మృతి చెందిన వారికి మానవతా దృక్పథంతో అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే గాదేల ప్రాంతానికి చెందిన ఓ యాచకుడు మృతి చెందిన వార్త తెలుసుకొని ఆయనకు అంత్యక్రియలు నిర్వహించడం ఆ పరమశివుని ఆజ్ఞగా భావించి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు మాకు అండదండలుగా స్థానికులు మరియు ఆ పరమశివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో కోడూరు సర్పంచ్ బుడిగి శివయ్య, ఆదర్శ స్కూల్ కరస్పాండెంట్ చంగల్ రాజు,యనమల రత్తయ్య, చెన్నం శెట్టి పురుషోత్తం, పంచాయతీ సిబ్బంది సుధాకర్, పోలీస్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# మహిళా శక్తికి వందనం: సెయింట్ పాల్స్ స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం









**ఎనికేపాడు, మార్చి 7, జనసముద్రం ప్రతినిధి సురేష్**

స్థానిక ఎనికేపాడులోని సెయింట్ పాల్స్ స్కూల్ ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. నర్సరీ నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల తల్లులు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. "మహిళలు కేవలం గృహిణులు మాత్రమే కాదు, వారు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి స్వరూపిణులు. విద్యార్థులను క్రమశిక్షణతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దడంలో తల్లుల పాత్ర అమోఘం. అటువంటి తల్లులందరికీ ఈ రోజు గౌరవపూర్వక వందనం సమర్పించడం మా పాఠశాలకు గర్వకారణం" అని పేర్కొన్నారు.

**అలరించిన వేడుకలు:**

ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరిగిన ఈ సంబరాల్లో విద్యార్థులు మహిళా సాధికారతపై ప్రసంగించారు. తల్లుల కోసం నిర్వహించిన పలు కార్యక్రమాలు వారిలో ఉత్సాహాన్ని నింపాయి. చివరగా, కార్యక్రమానికి విచ్చేసిన తల్లులందరికీ పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు మరియు వందలాది మంది తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను దిగ్విజయం చేశారు.

# యల్.బి.ఆర్.సి.ఈ ఎన్ .ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆపద సేవ సదైవ సర్వత్ర కార్యక్రమం.

**మైలవరం మార్చి 7:**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

మైలవరం మండలం మైలవరంలోని స్థానిక లకి రెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ లో "ఆపద సేవ సదైవ సర్వత్ర " కార్యక్రమాన్ని మార్చి 07 వ తేదీన లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల యన్.యస్.యస్. యూనిట్ మరియు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్ డి ఆర్ ఎఫ్) వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా జి.వెంకటేష్ సెకండ్ ఐ.సి. మాట్లాడుతూ టెన్త్ బి.యన్. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) భారతదేశంలో ఒక ప్రత్యేక దళం, ఇది ప్రకృతి మరియు మానవ నిర్మిత విపత్తులకు ప్రతిస్పందించే బాధ్యతను కలిగి ఉంది. ఇది హోం మంత్రిత్వ శాఖ కింద పనిచేస్తుంది మరియు దేశంలో విపత్తు నిర్వహణ సామర్థ్యాలను బలోపేతంచేసే లక్ష్యంతో స్థాపించబడిందని అయన అన్నారు.

టెన్త్ బి.యన్. ఎన్ డి ఆర్ ఎఫ్ టీమ్ కమాండర్,




భూపేంద్ర కుమార్ మాట్లాడుతూ తుఫాను సమయంలో ప్రాణనష్టాన్ని తగ్గించడంలో ముందస్తు తరలింపులు, శోధన మరియు రక్షణ కార్యకలాపాలు మరియు సహాయ సహకారాలు అందించడం మరియు లోతట్టు ప్రాంతాలలో చిక్కుకున్న వారిని రక్షించడం , పౌర పరిపాలన సహకారంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం గురించి వివరించారు. అనంతరం

ప్రకృతి వైపరీత్యాలు, మానవ నిర్మిత విపత్తుల సమయంలో సహాయక చర్యలు చేపట్టడం, వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడం, మరియు విపత్తు



నిర్వహణలో అప్రమత్తంగా ఉండే అవగాహన కార్యక్రమాలను(ఎన్‌డిఆర్ఎఫ్)బృందంనిర్వహించడం జరిగింది .

ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్ ఎఫ్ హేడ్ కానిస్టేబుల్ యన్.వాసుదేవరాజు సివిల్ విభాగపు ప్రొఫెసర్ డా.వి.రామకృష్ణ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా శివ హరి ప్రసాద్, యస్.ఉమామహేశ్వర రెడ్డి, కళాశాల యన్.యస్. యస్. మరియు యన్.సి.సి వాలంటీర్స్ కళాశాల విద్యార్దిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐసిసి సహేలి గర్ల్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంబరాలు.




**మైలవరం మార్చి 7:**
**జన సముద్రం న్యూస్ ప్రతినిధి:( జి అశోక్)**

మైలవరం మండల మాలవరం లోని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఐ సి సి సహేలి గర్ల్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం - 2026 సంబరాలు 07-03-2026 ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి శ్రీమతి పి.అనురాధ , సూపెరెంటెండింగ్ ఇంజనీర్ ఎన్ టి టి పి ఎస్,



ఇబ్రహీంపట్నం ముఖ్య అతిథిగా విచ్చేసారు .ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత మహిళలకు గౌరవం, గుర్తింపు మరియు సామాజిక, ఆర్థిక అభివృద్ధిని పెంపొందిస్తాయని తెలిపారు .

వైస్‌ప్రిన్సిపాల్‌డాక్టర్‌బి. రమేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఏ విషయంలో అయినా మానసిక వత్తిడిని తగ్గించుకొని ధైర్యంగా ముందుకు సాగిపోవాలని తెలిపారు.

డాక్టర్ ఓ.రమాదేవి, ప్రిసైడింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ మహిళలకు సాధికారతతోపాటు, సమానత్వం, అన్ని రంగాలలో అభివృద్ధి, విద్య ముఖ్యమని తెలిపారు.

ఈ సందర్భంగా వివిధ పోటీలలో ప్రతిభ కనపరచిన మహిళా అధ్యాపక, అధ్యాపకేతర మరియు విద్యార్థినులకు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ రెడ్డి గారు , ముఖ్య అతిధి మరియు ప్రిసైడింగ్ ఆఫీసర్ బహుమతులు ప్రధానం చేసారు మరియు ఈ కార్యక్రమంలో 950 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, కోఆర్డినేటర్స్, మహిళా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్స్ జి.తబిత, ఎస్.కె. రజీన నిర్వహించారు.

# శ్రీ సాయి డెవలపర్స్ కార్తిక టౌన్షిప్ వారి సహకారంతో జరిగిన అన్నప్రసాద భోజనాలు పంపిణీ

**జనసముద్రం న్యూస్, కారంపూడి, మార్చి 7;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో నిర్వహించే అన్న ప్రసాద భోజనాల కార్యక్రమానికి శనివారం దాతలుగా శ్రీ సాయి డెవలపర్స్, కార్తిక టౌన్ షిప్ సాగర్ రోడ్డు ఎల్ సీ కె సిమెంట్ ఫ్యాక్టరీ ఎదురు మాచర్ల భవనాశి ప్రసాదరావు, పమ్మి శ్రీనివాసరెడ్డి, బొగ్గారపు శ్రీనివాసరావు, పోలా సత్యనారాయణ ( సత్యం), చేకూరి సూర్యనారాయణ, వీరందరూ అన్నప్రసాద భోజనాల కార్యక్రమానికి సహకారం అందించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, గుండా పద్మ,భవనారి అనంతలక్ష్మి, భాను తేజ, సూరే నాగలక్ష్మి, గుండా ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అన్నదానం విరాళం.



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.మార్చి.07.**

గుడివాడ పట్టణం పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శనివారం తలనీలాలు సమర్పించిన మరియు దూర ప్రాంత భక్తులకు నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమమునకు గుడివాడ పట్టణ మండా వారి వీధి వాస్తవ్యులు శ్రీ చిత్తజల్లు శశీతన్ సాయి మణికంఠ పవన్ కుమార్ - సాయి లక్ష్మీ దుర్గ దంపతులు రూ.10,116/- అక్షరాల పది వేల నూట పదహారు రూపాయల నగదు సొమ్మును శాశ్వత అన్నదాన పథకమునకు విరాళముగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ లింగం శివరామ ప్రసాద్ (చిట్టి బాబు ) మరియు ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ నిమ్మగడ్డ వెంకట కృష్ణారావు, శ్రీ చందు శ్రీనివాస్, శ్రీ జోగి సాంబశివరావు, శ్రీ పిచ్చేటి రాజేశ్వరరావు, శ్రీమతి వేదాంతం కృష్ణవేణి, శ్రీమతి పంతంగి హేమ, శ్రీ గూడపాటి సుజాత, శ్రీమతి కొడాలి విజయలక్ష్మి మరియు అర్చక స్వామి శ్రీ వేదాంతం అప్పలాచార్యులు చేతుల మీదుగా అందజేసి ఉన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలియజేసినారు. సదరు నగదు సొమ్మును శాశ్వత అన్నదాన పథకం కింద ఫిక్స్ డిపాజిట్ చేయబడునని, దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ స్వామి వారి శేష వస్త్రము ప్రసాదము అందజేసియున్నారు అని తెలియజేసినారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన ఉమా.



**కుందుర్పి ,మార్చి, 7,జనసముద్రం న్యూస్ :.**

మండలంలోని యర్రగుంట గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు పెద్ద వన్నూరప్ప వారి రామాంజనేయులు శుక్రవారం ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశానికి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంటర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మాదినేని, ఉమామహేశ్వర నాయుడు.జిల్లా కార్యనిర్వా కార్యదర్శి ,తలారి, సత్తి, శెట్టూరు మండలం అబ్జర్వార్, వన్నూర్ రెడ్డి, మాజీ స్టేట్ వాల్మీకి డైరెక్టర్ పాలాక్షి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ,లింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల పట్టణంలోని సెయింట్ ఆన్స్ స్కూల్ లో జరిగిన "గ్రాడ్యూయేషన్ డే" కార్యక్రమం



**జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, మార్చి 7;**

మాచర్ల పట్టణం లోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శనివారం "గ్రాడ్యూయేషన్ డే" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల ఎంఈఓ అల్లి సురేష్, సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ సిస్టర్ తుమ్మా సుజాత, ఫాదర్ బాల స్వామి, సిస్టర్ ఇన్నమ్మ, సిస్టర్ అనిత, సిస్టర్ సిల్వియా, సిస్టర్ శ్వేతా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించినారు. ఈ సందర్భంగా మాచర్ల ఎంఈఓ అల్లి సురేష్ మాట్లాడుతూ.. సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నది, అలాగే పిల్లలకు చదువుతో పాటు క్రమశిక్షణ చాలా ముఖ్యం అని, పిల్లలు మనోధైర్యాన్ని కలిగి ఉండాలని, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని పిల్లలకు సూచించారు. అలాగే సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ సుజాత మాట్లాడుతూ.. తల్లితండ్రులు మా పై ఎంతో నమ్మకంతో మా స్కూల్ లో చేర్పించిన పిల్లలను మేము అదే రీతిలో వారికి మంచి విద్యాబుద్ధులు నేర్పించి మట్టి ముద్దలాంటి పిల్లలను శిల్పాల వలె తయారు చేస్తున్నామని, మా స్కూల్ లో చదువుతున్న చాలా మంది పిల్లల తల్లితండ్రులు గ్రామీణ ప్రాంతంలోని సన్న,చిన్నకారు రైతుల పిల్లలు. వారు వాళ్ళ పిల్లలను మా దగ్గర చేర్పించేటప్పుడు అమ్మ,నాన్న అనే రెండు పదాలు మాత్రమే వాళ్ళకు తెలుసు. కానీ ఇప్పుడు మేము వారికి యుకేజీ నుండి ఒకటవ తరగతిలో ప్రవేశానికి బాట వేసినాం, అలాగే పిల్లలకి చదువు ఎంత ముఖ్యమో క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమములో ఫాదర్ బాల స్వామి, సిస్టర్ ఇన్నమ్మ, సిస్టర్ అనిత, సిస్టర్ సిల్వియ, సిస్టర్ శ్వేతా మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంకాలగూడెంలో వివాహ రిసెప్షన్‌కు హాజరైన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి విజయ్ నాయక్ దంపతులు

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 07,**

ఏలూరుజిల్లా,కొయ్యలగూడెం మండలం, అంకాలగూడెం గ్రామంలోని సురేష్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వివాహ రిసెప్షన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. జేష్ఠ వారి కుటుంబ ఆహ్వానం మేరకు ఈ వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. జేష్ఠ రామకృష్ణ చిన్న కుమారుడి వివాహ రిసెప్షన్ సందర్భంగా అతిథులు నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు వధూవరులను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కూటమి నాయకులు, స్థానిక ప్రముఖులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఈసందర్భంగావధూవరులకుభవిష్యత్తులోసుఖసంతోషాల తో జీవించాలని ఆకాంక్షించారు.

కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోవింద నామస్మరణతో మార్మోగిన చిన్న వెంకన్న క్షేత్రం.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 7 ద్వారక తిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రీతికరమైనరోజుసందర్భంగాఆలయానికితెల్లవారుజాము నుంచే భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది. గోవింద నామాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం, అలివేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్ దర్శనం క్యూ లైన్లు, ప్రసాదం టికెట్ కౌంటర్లు, కళ్యాణ కట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు, నిత్య అన్నదానం భక్తులతో రద్దీగా మారాయి. వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూలో దర్శనానికి అనుమతించారు. శ్రీవారి నిత్య కళ్యాణంలో 83 జంటలు పాల్గొన్నారు. భక్తులు గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాల శోభను సంతరించుకున్నాయి. ఆలయ కార్యనిర్వాహణ అధికారి యర్రం శెట్టి భద్రాజి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైనా అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

# రెడ్డిగూడెం ముప్పిడి నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం.

## ప్రజలకు అరుదైన అవకాశం.

**రెడ్డిగూడెం మార్చి 7:**
**జన సముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం రెడ్డిగూడెం లో ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో, శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఎమ్మెన్నార్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ముప్పిడి నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డిగూడెంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతోంది.

ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలు ఉన్న వారికి సరైన వైద్య సూచనలు అందిస్తారు. అవసరమైన వారికి శస్త్రచికిత్స (ఆపరేషన్) అవకాశాలు కూడా కల్పించబడతాయి.

ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనితమకంటిఆరోగ్యాన్నిపరీక్షించుకోవాలని మనవి.

తేదీ: 08-03-2025ఆదివారం సమయం: ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు స్థలం: ఎం ఎన్ ఆర్ కాంప్లెక్స్, రెడ్డిగూడెం

**గమనిక:**శిబిరానికి హాజరయ్యే ప్రతి ఒక్కరూ తప్పని




సరిగాఆధార్‌కార్డుతీసుకునిరావలసిందిగామనవి. సంప్రదించవలసినఫోన్:9394748883..తెలిపారు

# కలెక్టర్ కృతిక శుక్లాకు కృతజ్ఞతలు తెలిపిన కుక్కమూడి ప్రసాద్

**జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా,**
**నర్సరావుపేట, మార్చి 7;**

పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా కు పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, బాధితురాలు సూర్ల స్టెల్లా కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. శనివారం పల్నాడు జిల్లా నరసరావుపేట లోని కలెక్టర్ కార్యాలయం నందు కుక్కమూడి ప్రసాద్ ఆధ్వర్యంలో చిలకలూరిపేట ఏఎంజీ లో ఉంటూ, రెండు చేతులు కాళ్లు లేని సూర్ల స్టెల్లా తో కలెక్టర్ కృత్తికా శుక్లా ను కలిసి 15వేల రూపాయల పెన్షన్ మంజూరు చేయించాలని,35కేజీల బియ్యం ఇచ్చేలా చూడాలని, నివేశన స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ పలు సమస్యలతో కూడిన అర్జీని కలెక్టర్ కు అందజేశారు.

**ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ..**

2026 ఫిబ్రవరి 21న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలోభాగంగావినుకొండకు ముఖ్యఅతిథిగా



విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ప్రజావేదిక వద్ద బాధితురాలైన స్టెల్లా కలిసి పై సమస్యలను పరిష్కరించాలని, మానసికంగా, ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నానని

విన్నవించుకోగా, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఆమె సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కు చెప్పారు. దానిలో భాగంగా శనివారం కలెక్టర్ ను కలవడం జరిగిందని ఈ సమస్యలపై కలెక్టర్ కృతిక శుక్లా సానుకూలంగా స్పందించి ఇంటి పట్టా ఇవ్వాలని, 35 కేజీలు బియ్యం ఇచ్చే విధంగా



చూడాలని, ఆమె చేయగలిగిన ప్రభుత్వ ఉద్యోగం త్వరలో ఇచ్చే విధంగా చూడాలని అధికారులను ఆమె ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో వికలాంగురాలైన స్టెల్లా సమస్యలను పరిష్కరించిన పల్నాడు జిల్లా కలెక్టర్ కు అభినందనలు కృతజ్ఞతలు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు, పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ (బాండెడ్ లేబర్) చింతపల్లి లాజర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నాయకులకు క్షమాభిక్షలు, క్యాడర్ కు ఎన్కౌంటర్లు

**- కొంత విస్మయాన్ని కొంత హర్షాన్ని వ్యక్తం చేస్తున్న ప్రజలు,మేధావులు,విద్యార్థులు, కళాకారులు,యువతి యువకులు,**

**జనసముద్రం న్యూస్, విశాఖపట్నం, 8మార్చి,**

నక్సల్స్ నాయకుల క్షమాభిక్ష విషయంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరు పట్ల పలువురు ప్రజలు తమ కొంత విస్మయాన్ని కొంత హర్షన్ని వ్యక్తం చేస్తున్నారు, క్షమా భిక్ష వల్ల హింస, ప్రాణ నష్టం,రక్త పాతం, తప్పినందుకు తమ యొక్క హర్షన్ని వ్యక్తం చేస్తున్నారు,,అలాగే ఇదే క్షమా భిక్ష ను మావోయిస్టు క్యాదర్కు ఎందుకు అమలు చేయలేదని తమ యొక్క విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు,,ఎంతో మంది యువ మావోయిస్టు క్యాడర్(దారి తప్పిన బావి భారత పౌరులు)ప్రభుత్వ దళాలు ల తో జరిగిన పోరాటంలో(ఎన్కౌంటర్) తమ యొక్క ,ప్రాణాలను పోగొట్టుకున్నారు అని పలువురు చెబుతున్నారు,,ప్రభుత్వాలు వారికి కూడా







క్షమాభిక్ష కల్పించి ఉపాధి పట్ల కొత్త జీవితం పట్ల భరోసా కల్పించి ఉంటే వారు ఆయుధాలు వొదిలి జన జీవన స్రవంతి లో కలిసేవారు అనే అభిప్రాయాన్ని రెండు వైపుల ఇంత రక్త పాతం, ప్రాణ నష్టం జరిగివుండేది కాదు అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు,,ఇప్పటి కైన ప్రభుత్వాలు స్పందించి క్షమాభిక్ష పట్ల పక్కగా భరోసా కల్పించినట్లయితే ఇంకా అజ్ఞాతం లో ఉన్నా మరింతమంది ప్రజా పోరటవాదులు జన జీవన స్రవంతిలో కలిసే అవకాశం ఉందని పలువురు సీనియర్ సిటిజన్ లు చెబుతున్నారు,,నిర్బంధంలో వున్న నక్సలైట్లు శిక్ష కాలం పూర్తయిన తరువాత వారికి ఆర్థికంగా ఉపాధి అవకాశాలు కల్పించినట్లు అయితే వారు కూడా జన జీవన స్రవంతిలో కలిసి అందరిలాగే వారు కూడా సాధారణ జీవితం గడిపే అవకాశం ఉందని ప్రజా సంఘాల నాయకులు చెబుతున్నారు,,ఇప్పుడు జన జీవన స్రవంతిలో కలుస్తున్న మావోయిస్టు నాయకులు దేశ సర్వభౌమత్వాన్ని చట్టాలను గౌరవించాలని వాటికి అనుగునముగా ఉండలనీ పలువురు తమ యొక్క అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు,,ప్రభుత్వాలు కూడా దేశం లోని యువతి యువకులకు విద్యా ఉపాధి అవకాశాలను కల్పించి గిరిజన ప్రాంతాల లో ఉన్న విలువైన సంపదను దేశ అభివృద్ధికి ఉపయోగించి దాని ద్వారా వొచ్చిన ఫలితాన్ని గిరిజన సంక్షేమానికి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఖర్చు చేసినట్లయితే ఇలాంటి ఉద్యమాలు తిరిగి పుట్టుకు రావు అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు,,

# ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ముస్తాబాద్, మార్చి 7:**
**జనసముద్రం ప్రతినిధి సురేష్ గన్నవరం**

ముస్తాబాద్‌లోని నవభారత్ హై స్కూల్ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ షేక్ ఇమామ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా షేక్ ఇమామ్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్నారని కొనియాడారు. "గతంలో ఒకే పనికి స్త్రీ, పురుషుల మధ్య వేతన వ్యత్యాసం ఉండేదని, కానీ నేడు ఆ అసమానతలు తొలగిపోయి సమాన గౌరవం, సమాన వేతనం లభిస్తుండటం




శుభపరిణామం" అని ఆయన పేర్కొన్నారు.

ఈ వేడుకల్లో భాగంగా పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల తల్లులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.

సన్మానం అందుకున్న వారిలో:

శ్రీమతి నిర్మల, శ్రీమతి కవిత, శ్రీమతి నగీన, శ్రీమతి సత్యవతి, శ్రీమతి లక్ష్మి, శ్రీమతి అమీరున్నిసా,




శ్రీమతి షమీం, శ్రీమతి విద్య తదితరులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షేక్ జాకీరా సుల్తానా, ఉపాధ్యాయునులు షేక్ హసీనా, జయశ్రీ, విజయలక్ష్మి, సుభద్ర, జీవనజ్యోతి, లిల్లీ, ప్రసన్న, కరిష్మా, షారుణ్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేవరాంపాడు నేతి మత్స్య అవతార శ్రీవేంకటేశ్వర స్వామిఆలయ తిరునాల్లలో. ఆయుష్ మేగవైద్యశిబిరంబి డాక్టర్ ఆర్ శ్రీనివాస్.

**(జలసముద్రం )(నాయక్), (రాజుపాలెం) మండలం**

,దేవరంపాడు వెంకశ్వెంకటేశ్వర స్వామి ఆలయం నందు ఆరోగ్యమేల మేగ ఆయుష్ వైద్య శిబిరం (శడాక్టర్ ఎం శేఖర్ రాజు ఆర్ డి డి ఆదేశానుసారం క్యాంపు నిర్వహించబదినది డాక్టర్లు ఆర్ శ్రీనివాస్, .పద్మావతి.డాక్టర్‌సుధాకర్‌వైద్యాధికారి ఆధ్వర్యములో దేవస్థానానికి వచ్చినటువంటిభక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరిపడే దీర్ఘకాలిక వ్యాధులకు తరుణ వ్యాధులకు ఆయుష్ మందులను సుమారుగా 629 మంది ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది మరియు రక్త చాప ము మధుమేహం వ్యాధులను జీవనశైలి మార్పులతో ఆహారంలో పీచు పదార్థాలు చిరుధాన్యాలు మరియు ఔషధ మొక్కలతో ప్రదర్శించి వాటి ద్వారా కరపత్రాల ద్వారా పట్టణ సీఐ మరి పోలీసు అధికారులు ద్వారా పోస్టరు



ఆవిష్కరించడం జరిగింది.

ఆయుష్ జీవనశైలి విడుదల చేయించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సురేష్ ఈ ఓ దేవాలయం చైర్మన్ వెంకటేశ్వర్ పోలీస్ అధికారులు జెడ్ పి టి సి, ఏం పి టి సి, ఎం పి పి ,ఈ ఓ పాల్గొన్నారు.

డాక్టర్ ఆర్ శ్రీనివాస్, డాక్టర్ సుధాకర్ , డాక్టర్ పద్మావతి మరియు సిబ్బంది లక్ష్మీనారాయణ వెంకటరామయ్య , , యోగ టీచర్ల వెంకటరమణ రమేష్ కోటేశ్వరమ్మ భూక్య హనుమంతరావు నాయక్ పాల్గొన్నారు

# చిక్కవరం చెరువులో ముగ్గురు విద్యార్థుల మృతిపై విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తీవ్ర దిగ్భ్రాంతి

**- కేవలం డబ్బు పిచ్చితో చేసిన అక్రమ తవ్వకాలే ఈ ముగ్గురు అమాయకుల ప్రాణాలు తీశాయని ఆరోపణ.**
**- నిబంధనలకు విరుద్ధంగా చెరువుల్లో తాడిచెట్టు లోతు వరకు తవ్వడం వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగిందనీ వెల్లడి**
**- గన్నవరం నియోజకవర్గంలో అక్రమ తవ్వకాల కారణంగా ఇప్పటివరకు 34 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత ఆవేదనకరం**
**- ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశం;--- కలెక్టర్, అధికారులతో మాట్లాడి బాధితులకు తక్షణ సాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ**
**- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి మృతుల కుటుంబాలకు న్యాయం చేస్తానని వెల్లడి**
**- చెరువులు ఊరి ఉమ్మడి ఆస్తులు... గ్రామాల్లోని పెద్దలు తమ ఊరి చెరువులను అక్రమార్కుల నుంచి వారే కాపాడుకోవాలనీ పిలుపు**

గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్

గన్నవరం మండలం చిక్కవరం గ్రామంలో చెరువులో పడి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటనపై ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చెరువులో ప్రమాద వశాత్తూ పడి మృతి చెందిన 8వ తరగతి చదువుతున్న దుప్పుల వినయ్‌కుమార్ (14), 10వ తరగతి విద్యార్థి బిళ్ళ మోహన్ సాయి (15), మరియు ముచ్చ వెంకట జోసెఫ్ (15) ల కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..

ఈ ఘటన అత్యంత హృదయవిదారకమని, చెరువు ఎంట్రన్స్‌లోనే 12 అడుగుల లోతు ఉండటం, మరికొంత ముందుకు వెళ్తే తాడిచెట్టు లోతు ఉండటమే ఈ ప్రమాదానికి కారణమని పేర్కొన్నారు. గత తొమ్మిదేళ్లుగా చెరువులు ఊరి ఉమ్మడి ఆస్తులని, వాటిని అక్రమంగా తవ్వనివ్వద్దని తాను రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి మొత్తుకుంటున్నా ఎవరూ పట్టించుకోలేదని, కేవలం డబ్బు పిచ్చితో చేసిన అక్రమ తవ్వకాలు కారణంగానే ఈ ముగ్గురు అమాయక విద్యార్థుల మరణించారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల



ప్రకారం ప్రమాదాల్లో చనిపోయిన వారికి తక్షణ సాయం అందించే విషయంలో ఉన్న ఇబ్బందులపై కలెక్టర్, ఎంఆర్‌ఓలతో మాట్లాడానని తెలిపారు. ఈ ఘటన పై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. చనిపోయిన విద్యార్థులు బీసీ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారని, వారిలో ఒక విద్యార్థి వెంకట జోసెఫ్ తల్లిదండ్రులకు కనీసం ఇంటి స్థలం కూడా లేదని వారికి ఇంటి స్థలం కేటాయించాలని తహసిల్దార్ కు సూచించారు. అలానే మరో విద్యార్థి బిల్లా మోహన్ సాయి తల్లి గతంలో జరిగిన ప్రమాదంలో చేయి కోల్పోయి అత్యంత దీనస్థితిలో ఉందని, కనీసం ఉండటానికి సరైన ఇల్లు కూడా లేని ఆ కుటుంబానికి పీఎంఏవై కింద రూ. 2.5 లక్షలు మంజూరు చేయించి, మిగిలిన మ్యాచింగ్ గ్రాంట్ తానే భరించి ఇల్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లతో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తానని స్పష్టం చేశారు. మానవ తప్పిదం వల్ల జరిగిన ప్రాణనష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో బ్రహ్మలింగయ్య చెరువు డీసిల్టింగ్ పేరుతో 16 కోట్లు కొల్లగొట్టి, నిబంధనలకు విరుద్ధంగా తాడిచెట్టు లోతు వరకు తవ్వేశారని విమర్శించారు. అక్రమంగా చెరువులు తవ్వటం వల్ల ఈ నియోజకవర్గం లో 34 మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా మట్టి తవ్వే వారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి చేరి ఇలాంటి పాపపు పనులకు



ఒడిగడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజున కూడా, క్వారీ నుంచి మట్టి తవ్వి సభకు తరలించి మాజీ ఎమ్మెల్యే అనుచరులు 7 కోట్ల రూపాయల బిల్లులు తీసుకున్నారని ఆరోపించారు. అలాంటి వారి వల్ల అమాయకులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజల కోసం తాను పనిచేస్తానని, ప్రతిపక్ష పార్టీ కార్యకర్తపై కూడా తప్పుడు కేసులు పెట్టనని స్పష్టం చేశారు. గ్రామాలలోని పెద్దలు తమ ఊరి చెరువులను అక్రమార్కుల నుంచి కాపాడుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చెరువులన్నింటికీ ఫెన్సింగ్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వంతో మాట్లాడతానని, అక్రమ గ్రావెల్ తవ్వకాలను కూడా అరికడతానని యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల తహశీల్దార్ కెవి శివయ్య, గన్నవరం సీఐ ప్రసాద్, రాష్ట్ర టిడిపి నాయకులు దొంతు చిన్నా, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, చిక్కవరం గ్రామ టిడిపి అధ్యక్షులు మణిమాల వెంకట అప్పారావు, చిట్టినేని జోజి, బోడపాటి రవి, జొన్నలగడ్డ సుధాకర్, యనమదల సతీష్, బండి భాస్కర్, అన్నే హరికృష్ణ, కోటగిరి రాజేంద్ర వరప్రసాద్, కొలుసు కనకసుబ్బారావు, పూర్ణ, సత్యనారాయణ, వీరబాబు, రమేష్, వీరస్వామి, జోజిబాబు, నువ్వుల సురేష్, నువ్వుల అనుమాలు, తిరువీధి నరేష్, మల్లారెడ్డి కిషోర్, పరుచూరి నరేష్, చల్లగుల్ల సందీప్, కంచర్ల సూర్య, నందిపాముల పృథ్వీ, చల్లగాలి సునీల్, జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యాంత్రికంగా మారిపోతున్న బంధాలను పునరుద్ధరించడమే అమ్మ చేతి గోరుముద్ద: డైరెక్టర్ సూరి పవన్ కుమార్

## శ్రీ ప్రజ్ఞ పాఠశాలలో 'గోరుముద్ద' వేడుక

గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్ మార్చి 7:

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో యాంత్రికంగా మారిపోతున్న బంధాలను పునరుద్ధరించడమే అమ్మ చేతి గోరుముద్ద కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని శ్రీ ప్రజ్ఞ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ సూరి పవన్ కుమార్ తెలిపారు. శనివారం శ్రీ ప్రజ్ఞ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జరిగిన అమ్మ చేతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ప్రేమకు ప్రతిరూపమైన అమ్మ హస్తంతో పిల్లలకు గోరుముద్దలు తినిపించే అపురూప కార్యక్రమానికి గన్నవరం శ్రీ ప్రజ్ఞ పాఠశాల వేదికైందని తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో 'అమ్మ చేతి గోరుముద్ద – అమృతం కంటే మిన్న' అనే వినూత్న కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ వేడుకలో ఎల్.కె.జి. నుండి రెండో తరగతి వరకు చదువుతున్న చిన్నారులు, వారి తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేసినట్లు తెలిపారు.

"అమ్మ చందమామను చూపిస్తూ, కథలు చెబుతూ





తినిపించే ఆ ఒక్క గోరుముద్దలో అనంతమైన ప్రేమ దాగి ఉంటుంది అని వెల్లడించారు. అది కేవలం ఆకలిని తీర్చే ఆహారం కాదు.. బిడ్డకు మానసిక స్థైర్యాన్ని, శారీరక దృఢత్వాన్ని ఇచ్చే అమృతం" అని పేర్కొన్నారు. ఎన్ని రకాల ఖరీదైన హోటల్ పదార్థాలు తిన్నా, అమ్మ చేతి రుచికి అవి సాటిరావని, ఆ ఆత్మీయత పిల్లల వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాదిగా మారుతుందని వివరించారు. తల్లులు తమ పిల్లలతో గడిపే ఇలాంటి సమయం వారి మధ్య అనుబంధాన్ని మరింత పెంచుతుందని ఆకాంక్షించారు.

పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణాన్ని తలపించింది అని అన్నారు. తల్లులు తమ పిల్లలను ఒడిలో కూర్చోబెట్టుకుని, ఎంతో మురిపెంగా గోరుముద్దలు తినిపిస్తున్న దృశ్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి అని అన్నారు. చిన్నారులు సైతం తమ తల్లుల చేతి ముద్దలను తింటూ ఎంతో ఆనందంగా గడిపారు అని అన్నారు. ఈ సందర్భంగా కొందరు తల్లులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ రాజరాజేశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఇలాంటి సంప్రదాయాలు, విలువలు పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఈ వేడుకలో పాఠశాల ఎగ్జిక్యూటివ్ సభ్యులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు , తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నట్లు తెలిపారు. చివరగా ఉపాధ్యాయులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# పెన్నుల పండుగ సందర్భంగా లక్ష్మీగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, మార్చి:07

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో ఉన్న స్వయంభూ లక్ష్మీగణపతి స్వామి ఆలయంలో పెన్నుల పండుగ సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన దాత ఆకెళ్ళ సూర్యనారాయణ మూర్తి భార్య పద్మావతి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పెన్నుల పూజ ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ఆలయ చైర్మన్ చాగంటి సాయిబాబారెడ్డి, ధర్మకర్తలు రెడ్డి ధనలక్ష్మి, రాయుడు అశోక్, కొడమంచిలి సూర్యలక్ష్మి, పడిపే రమణ, జంగం మంగ, దుమ్ము మహేష్, జంపా లక్ష్మి, జొన్నల వర్ధనమ్మ, అయినపర్తి పోసుబాబు పాల్గొన్నారు. అర్చకులుకొడమంచిలి సత్యనారాయణ, గొల్లపల్లి చలపతి శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



# రేపు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుట్టాయగూడెం జూనియర్ కాలేజ్ ఆవరణలో నిర్వహించనున్న కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

రేపు జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు బుట్టాయగూడెం జూనియర్ కాలేజ్ ఆవరణలో చేపట్టిన ఏర్పాట్లను శనివారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పరిశీలించారు. కార్యక్రమం నిర్వహణకు అవసరమైన వేదిక, కూర్చోవడానికి ఏర్పాట్లు, మహిళల సౌకర్యాలు వంటి అంశాలను ఆయన పరిశీలిస్తూ అధికారులకు మరియు నిర్వాహకులకు తగిన సూచనలు చేశారు.



మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని ఆయన అన్నారు. మహిళల ప్రతిభను వెలికితీసే విధంగా ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని నాయకులు మరియు కార్యకర్తలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి,అధికారులు,కూటమి నాయకులు మరియు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్ కు విరాళం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 7 ద్వారకాతిరుమల.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్ కి శనివారం తణుకు వాస్తవ్యులు కె .బాల వెంకట కృష్ణంరాజు దంపతులు రూ.1,00,000/- విరాళాన్ని అన్నదాన కార్యాలయంలో జమ చేశారు.

దేవస్థానం సూపరింటెండెంట్ కోటగిరి కిషోరు దాతలను ప్రత్యేకంగా అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# మైలవరంలో శాంతిభద్రతల పరిరక్షణకు 100 పోలీస్ బృందంతో తనిఖీలు.



మైలవరం మార్చి 7: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం లోని పోలీస్ స్టేషన్ పరిధిలో నీ పట్టణ గ్రామాలను శాంతిభద్రతల పరిరక్షణకు మైలవరంలో పోలీసులు ఆపరేషన్ వజ్ర ప్రహారా పేరుతో భారీ కార్డన్ సెర్చ్ నిర్వహించారు గంజాయి విక్రయాలు అసాంఘిక కార్యకలాపాలే లక్ష్యంగా 100కు పైగా బృందాలు అనుమానిత ప్రాంతాలను శోధనచేశాయి వాహనాలకు సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి పాత నేరస్తులపై నిఘ పెంచినట్లు ఏసిపి ప్రసాద్ రావు తెలిపారు ప్రజల భద్రత కోసం ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# రామవరప్పాడు లో చెత్త గుట్టలు.. రోగాల బారిన పడుతున్న ప్రజలు.

## నిధుల లేమి సాకుతో చేతులెత్తేసిన పంచాయతీ అధికారులు.

రామవరప్పాడు : మార్చి 07 జనసముద్రం ప్రతినిధి సురేష్





రామవరప్పాడు గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. ప్రధాన మార్గం మధ్యలో ఉన్న బ్రిడ్జికి ఇరువైపులా చెత్తాచెదారం గుట్టలుగా పేరుకుపోయినా పంచాయతీ సిబ్బంది అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. రోజుల తరబడి చెత్తను తొలగించకపోవడంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దీనికి తోడు దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో స్థానిక ప్రజలు, ఆ దారిన వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు, గ్రామ సర్పంచ్ పై నాలుగు కోట్ల రూపాయల అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులకు నిధులు లేవని కార్యదర్శులు చెబుతుండటం గమనార్హం. ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దోమలు, దుర్వాసనతో నరకయాతన అనుభవిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రామవరపాడులో పేరుకుపోయిన చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# కడియం జడ్పీ హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్ డాక్టర్ సువర్ణ వేణికి పౌర సన్మానం.

గోకవరం జనసముద్రం న్యూస్ మార్చి 07.

మనం ఏ వృత్తి లో ఉన్న సమాజసేవ మన వంతు బాధ్యతగా నిర్వర్తించాలని తూర్పుగోదావరిజిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ మహిళా విభాగపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ బూసి సువర్ణవేణి అన్నారు.

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపాలెంలో శుక్రవారం జరిగిన మానవ హక్కుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షురాలు జి అర్చన అధ్యక్షతన జరిగిన సమావేశానికి మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డపాటి దాస్, కాకినాడ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ కె రాజమాణిక్యం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బత్తిన రామకృష్ణ అనేకమంది ప్రముఖులు హాజరైన సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ మహిళా విభాగపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ బూసి సువర్ణవేణి ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ సమాజం కోసం చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించి మహిళా దినోత్సవం సందర్భంగా పౌర సన్మానం చేశారు. డాక్టర్



బూసి సువర్ణ వేణి తూర్పుగోదావరి జిల్లాలోని కడియం జడ్పీ హైస్కూల్ ప్లస్ స్కూల్ అసిస్టెంట్ గా ఇంగ్లీష్ టీచర్ గా పని చేస్తూన్నారని డాక్టర్ సువర్ణవేణి చేస్తున్న సర్వీసింగ్ గుర్తించి మానవ హక్కుల ఫౌండేషన్ లో బాధ్యతగల పదవితో తన సర్వీస్ కి తగిన గుర్తింపు వచ్చేవిధంగా మా ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తామని జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డపాటి దాస్ అన్నారు. అనంతరం డాక్టర్ సువర్ణవేణి ని సాలువ కప్పి పూలమాలవేసి పౌర సన్మానం చేశారు. ఈ మానవ హక్కుల దినోత్సవం లో రెండు తెలుగు రాష్ట్రాల నుండి అనేకమంది మహిళా ప్రముఖులు హాజరయ్యారు

# మహాత్మాగాంధీ ఉపాధిహామీని విజిబి రాంజీ గా మార్పు

పుల్లల చెరువు,మార్చి 8 జనసముద్రం న్యూస్.



కేంద్రప్రభుత్వం మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకాన్నివిజిబి రామ్ జీ పథకం గా మార్చినట్లు ఎంపిడివో మరియదాసు.తెలిపారు.మండలకేంద్రమైన పుల్లల చెరువు ఎంపిడివో సమావేశ భవనంలో విజిబి రామ్ జి పథకంపై మండల విలేకరులకు శనివారం ఆయన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపిడివో మరియదాసు మాట్లాడుతూ, ఈ పథకంలో కూలీలకు 125 పనిదినాలు,పీక్ సీజన్లో 60 పని దినాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.పారదర్శక పాలన,ఈ పథకం కింద జల సంరక్షణ,గ్రామీణ మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఏపీవో మోషే మాట్లాడుతూ,విబిజి రాంజీ పథకం ఏప్రిల్ నెల నుండి ప్రారంభమవుతుందని అన్నారు.ఈ పథకంలోశాశ్విత ఆస్తుల సృష్టి,మౌలిక వసతుల కల్పన చేయడం జరుగుతుందన్నారు.ఈ పథకంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు 6 వారాలపాటు షెడ్యూలు వేసి ఈ పథకం గొప్పదనాన్ని మీడియా ద్వారా ప్రచారం చేయటమే ఉద్దేశ్యంతో ఇల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మీడియా సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారుగతంలో వేతనాలకే పరిమితమైందనే అపోహ ఉండేదని కానీ విబిజి రామ్ జీలో శాశ్వత సంపద సృష్టి,జీవనోపాదులను పెంపొందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్య మన్నారు.యువతి,యువకులకు శిక్షణ ఇచ్చి వారి ఆర్థికంగా ఆదుకునేందుకు ఈ పథకం ఉపయోగ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# మల్లిడి శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, మార్చి:07



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామానికి చెందిన మల్లిడి శ్రీనివాసరెడ్డి(ఎం.ఎస్.ఆర్) మాతృమూర్తి మల్లిడి మాణిక్యం మరణించడంతో, మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. మాణిక్యం మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సబ్బేళ్ళ సుజాతావీరరాఘవరెడ్డి(ఎంపీటీసీ-1) తేతలి శ్రీనివాస్ రెడ్డి, కోనాల రామకృష్ణారెడ్డి, పడాల వెంకటరెడ్డి, ద్వారంపూడి చైతన్య బులిస్వామిరెడ్డి,ఎల్ల బుచ్చిలింగం తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా పిల్లిగుండ్లలో ప్రత్యేక గ్రామ సభ

## మహిళా సాధికారత, గ్రామ అభివృద్ధిపై చర్చలు – పరిశుభ్రతపై ఎం.జి.ఓ సభ్యుల స్కిట్ ఆకట్టుకుంది

శంకర్ పల్లి,( జనసముద్రం న్యూస్ మార్చ్ 08)

అంతర్జాతీయమహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లిగుండ్ల గ్రామంలో ప్రత్యేక గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. మహిళల సాధికారత, గ్రామ అభివృద్ధి మరియు స్వచ్ఛతపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామ సభలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు.

గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై అధికారులు, గ్రామ ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

గ్రామ పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ఎం.జి.ఓ సభ్యులు ప్రత్యేకంగా స్కిట్ ప్రదర్శించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా సక్రమంగా సేకరించి పంచాయతీ ద్వారా నిర్వహించాల్సిన అవసరాన్ని ఈ స్కిట్ ద్వారా గ్రామ ప్రజలకు వివరించారు. ఈ ప్రదర్శనకు గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. అనంతరం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈకార్యక్రమానికిప్రత్యేక అతిథిగా వాణి వేణుగోపాల్



రెడ్డి హాజరై మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, విద్య, ఉపాధి మరియు సామాజిక రంగాల్లో ముందుకు రావాలని ఆమె సూచించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ అధికారులు, వార్డు సభ్యులు, యువత, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల గౌరవాన్ని గుర్తుచేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరితవాతావరణాన్నిసృష్టించింది.

గ్రామాభివృద్ధి మరియు మహిళా సాధికారతపై గ్రామ ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# చిక్కవరం చెరువులో ముగ్గురు విద్యార్థుల మృతిపై విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తీవ్ర దిగ్భ్రాంతి

## గన్నవరం నియోజకవర్గంలో అక్రమ తవ్వకాల కారణంగా ఇప్పటివరకు 34 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత ఆవేదనకరం

చిక్కవరం మార్చి 07 ( జనసముద్రం న్యూస్ )

గన్నవరం మండలం చిక్కవరం గ్రామంలో చెరువులో పడి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటనపై ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చెరువులో ప్రమాద వశాత్తూ పడి మృతి చెందిన 8వ తరగతి చదువుతున్న దుప్పుల వినయ్‌కుమార్ (14), 10వ తరగతి విద్యార్థి బిళ్ళ మోహన్ సాయి (15), మరియు ముచ్చ వెంకట జోసెఫ్ (15) ల కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటన అత్యంత హృదయవిదారకమని, చెరువు ఎంట్రన్స్‌లోనే 12 అడుగుల లోతు ఉండటం, మరికొంత ముందుకు వెళ్తే తాడిచెట్టు లోతు ఉండటమే ఈ ప్రమాదానికి కారణమని పేర్కొన్నారు. గత తొమ్మిదేళ్లుగా చెరువులు ఊరి ఉమ్మడి ఆస్తులని, వాటిని అక్రమంగా తవ్వనివ్వద్దని తాను రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి మొత్తుకుంటున్నా ఎవరూ పట్టించుకోలేదని, కేవలం డబ్బు పిచ్చితో చేసిన అక్రమ తవ్వకాలు కారణంగానే ఈ ముగ్గురు అమాయక విద్యార్థుల మరణించారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రమాదాల్లో చనిపోయిన వారికి తక్షణ సాయం అందించే విషయంలోఉన్న ఇబ్బందులపై కలెక్టర్, ఎంఆర్ఓలతో మాట్లాడానని తెలిపారు. ఈ ఘటన పై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. చనిపోయిన విద్యార్థులు బీసీ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారని, వారిలో ఒక విద్యార్థి వెంకట జోసెఫ్ తల్లిదండ్రులకు కనీసం ఇంటి స్థలం కూడా లేదని వారికి ఇంటి స్థలం కేటాయించాలని తహసిల్దార్ కు సూచించారు. అలానే మరో విద్యార్థి బిల్లా మోహన్ సాయి తల్లి గతంలో జరిగిన





ప్రమాదంలో చేయి కోల్పోయి అత్యంత దీనస్థితిలో ఉందని, కనీసం ఉండటానికి సరైన ఇల్లు కూడా లేని ఆ కుటుంబానికి పీఎంఏవై కింద రూ. 2.5 లక్షలు మంజూరు చేయించి, మిగిలిన మ్యాచింగ్ గ్రాంట్ తానే భరించి ఇల్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లతో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తానని స్పష్టం చేశారు. మానవ తప్పిదం వల్ల జరిగిన ప్రాణనష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో బ్రహ్మలింగయ్య చెరువు డీసిల్టింగ్ పేరుతో 16 కోట్లు కొల్లగొట్టి, నిబంధనలకు విరుద్ధంగా తాడిచెట్టు లోతు వరకు తవ్వేశారని విమర్శించారు. అక్రమంగా చెరువులు తవ్వటం వల్ల ఈ నియోజకవర్గం లో 34 మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా మట్టి తవ్వే వారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి చేరి ఇలాంటి పాపపు పనులకు ఒడిగడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజున కూడా, క్వారీ నుంచి మట్టి తవ్వి సభకు తరలించి మాజీ ఎమ్మెల్యే అనుచరులు 7 కోట్ల రూపాయల బిల్లులు తీసుకున్నారని ఆరోపించారు. అలాంటి వారి వల్ల అమాయకులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజల కోసం తాను పనిచేస్తానని, ప్రతిపక్ష పార్టీ కార్యకర్తపై కూడా తప్పుడు కేసులు పెట్టనని స్పష్టం చేశారు. గ్రామాలలోని పెద్దలు తమ ఊరి చెరువులను అక్రమార్కుల నుంచి కాపాడుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చెరువులన్నింటికీ ఫెన్సింగ్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వంతో మాట్లాడతానని, అక్రమ గ్రావెల్ తవ్వకాలను కూడా అరికడతానని యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల తహశీల్దార్ కెవి శివయ్య, గన్నవరం సీఐ ప్రసాద్, రాష్ట్ర టిడిపి నాయకులు దొంతు చిన్నా, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, చిక్కవరం గ్రామ టిడిపి అధ్యక్షులు మణిమాల వెంకట అప్పారావు, చిట్టినేని జోజి, బోడపాటి రవి, జొన్నలగడ్డ సుధాకర్, యనమదల సతీష్, బండి భాస్కర్, అన్నే హరికృష్ణ, కోటగిరి రాజేంద్ర వరప్రసాద్, కొలుసు కనకసుబ్బారావు, పూర్ణ, సత్యనారాయణ, వీరబాబు, రమేష్, వీరస్వామి, జోజిబాబు, నువ్వుల సురేష్, నువ్వుల అనుమాలు, తిరువీధి నరేష్, మల్లారెడ్డి కిషోర్, పరుచూరి నరేష్, చల్లగుల్ల సందీప్, కంచర్ల సూర్య, నందిపాముల పృథ్వీ, చల్లగాలి సునీల్, జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గంధం మల్లయ్య ని పరామర్శించిన వకీల్ సాబ్ బత్తుల బాబూరావు

జనసముద్రం న్యూస్ వెల్దుర్తి మండలం, మార్చి 7 ;

వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య ఇటీవల జరిగిన ప్రమాదం లో ఎడుమ చేతి కి గాయమైన విషయం తెలుసుకున్న మాచర్ల పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు బత్తుల బాబూరావు (వకీల్ సాబ్), బొట్ల శ్రీనివాసరావు మరియు జన సైనికులు పరుశురాం, అశోక్ వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో గల మల్లయ్య స్వగృహంలో శనివారం పరామర్శించటం జరిగింది. ఈ సందర్భంగా తగినంత విశ్రాంతి తీసుకోవాలని మల్లయ్య కి బాబూరావు సూచించారు.



RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

# ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





జనసముద్రం న్యూస్ ,ముస్తాబాద్, మార్చి 7:

ముస్తాబాద్‌లోని నవభారత్ హై స్కూల్ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ షేక్ ఇమామ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా షేక్ ఇమామ్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్నారని కొనియాడారు. "గతంలో ఒకే పనికి స్త్రీ, పురుషుల మధ్య వేతన వ్యత్యాసం ఉండేదని, కానీ నేడు ఆ అసమానతలు తొలగిపోయి సమాన గౌరవం, సమాన వేతనం లభిస్తుండటంశుభపరిణామం" అని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల తల్లులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. సన్మానం అందుకున్న వారిలో: శ్రీమతి నిర్మల, శ్రీమతి కవిత, శ్రీమతి నగీన, శ్రీమతి సత్యవతి, శ్రీమతి లక్ష్మి, శ్రీమతి అమీరున్నిసా, శ్రీమతి షమీం, శ్రీమతి విద్య తదితరులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షేక్ జాకీరా సుల్తానా, ఉపాధ్యాయునులు షేక్ హసీనా, జయశ్రీ, విజయలక్ష్మి, సుభద్ర, జీవనజ్యోతి, లిల్లీ, ప్రసన్న, కరిష్మా, షారుఖ్‌మరియుఅధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి





రామాపురం జనసముద్రం న్యూస్ మార్చ్ 7

మహిళలు అని రంగాలలో ముందంజలో ఉండాలని సూపర్నెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ అన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజా చైతన్య సేవా రంగం ఆధ్వర్యంలో మార్చి 7 న ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి ప్రసాద్ సూపర్నెంట్ మట్లాడుతు మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని, మహిళల అభివృద్ధి ద్వారా కుటుంబం మరియు సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. మహిళలకు విద్య, ఆరోగ్యం మరియు ఉపాధి అవకాశాలు పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తరువాత డాక్టర్ కోటేశ్వరమ్మ మట్లాడుతు మహిళల ఆరోగ్యం, స్వయం ఉపాధి అవకాశాలు మరియు మహిళలపై జరిగే హింసను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి కూడా మహిళలకు వివరించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న సి ఏ యస్ డాక్టర్ హీనా హెడ్ నర్స్ కె. విజయలక్ష్మి స్టాఫ్ నర్స్ రాణి, డాక్టర్లు గుల్షన్, నీలోఫర్ బేగం, ప్రకృతి లను అభినందించి, వారి సేవలను గుర్తిస్తూ సన్మానం చేయటం జరిగింది. సమాజంలో మహిళల గౌరవం మరియు భద్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమం చివరగా ప్రజా చైతన్య సేవ సంగం ప్రాజెక్ట్ డైరెక్టర్ గడికోట చెన్నా రెడ్డి మట్లాడుతు ఈ కార్యక్రమంలో మహిళల సాధికారత, సమాన హక్కులు, మరియు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర గురించి అవగాహన కల్పించారు. మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో మహిళలకు సమాన హక్కులు మరియు గౌరవం కల్పించేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పిసిఎస్ ఎస్ సంస్థ సిబ్బంధి, హాస్పిటల్ స్టాఫ్, స్థానిక ప్రజలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన జయచంద్రా రెడ్డిని పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి

చిన్నమండెం జనసముద్రం న్యూస్ మార్చి 7

చిన్నమండెం మండల మానవత సంస్థ శాఖ చైర్మన్ జయచంద్రా రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కడపలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఈ సందర్భంగా శనివారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి జయచంద్రా రెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండి త్వరగా కోలుకోవాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ సీపీ నాయకులు



బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యలగూడెం లోని టీడీపీ మాజీ టౌన్ ప్రెసిడెంట్ జేష్ఠ రామకృష్ణ ద్వితీయ కుమారుడు వివాహ వేడుకలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి





జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

కొయ్యలగూడెంలో టీడీపీ మాజీ టౌన్ ప్రెసిడెంట్ జేష్ఠ రామకృష్ణ ద్వితీయ కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. దాంపత్య జీవితం సుఖశాంతులతో సాగాలని ఆకాంక్షిస్తూ వారికి ఆశీస్సులు అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబ విలువలు, పరస్పర గౌరవం, ప్రేమాభిమానాలతో కొత్త జీవితం ప్రారంభిస్తున్న వధూవరులు జీవితంలో విజయవంతంగా ముందుకు సాగాలని కోరుకున్నారు.

ఈకార్యక్రమంలో అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, జనసేన మండల ప్రెసిడెంట్ తోట రవి, టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీనివాస్, టీడీపీ మండల ప్రెసిడెంట్ పారేపల్లి రామారావు, సొసైటీ ప్రెసిడెంట్ దుగ్గిన శ్రీనివాస్, పారేపల్లి నరేష్, మన్నిడి సాయిబాబా, మట్టా శ్రీనివాస్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం,మార్చి,08,2026

# నూతన ఆవిష్కరణలతో అబ్బురపరిచిన ఏకత్వా విద్యార్థినిలు

**వీరులపాడు, మార్చ్ 07,జనసముద్రం ప్రతినిధి సురేష్**




కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విజ్ఞాన, సాంకేతిక విభాగంలో భారత జాతీయ నూతన ఆవిష్కరణ ఫౌండేషన్ పేరుతో ఎంతో ప్రతిష్టాత్మకం నిర్వహిస్తున్న ఇన్స్పైర్ మనక్ కార్యక్రమంలో ఏకత్వా పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి అద్భుతమైన ఘనత సాధించిన్నట్లు ఉప ప్రధానోపాధ్యాయులు ఐశ్వర్య సంబశివన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఐశ్వర్య మాట్లాడుతూ విజ్ఞాన సాంకేతికత నూతన ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా పాఠశాల 9వ తరగతి విద్యార్థిని మున్నంగి హేమమాద్వీక వాటర్ ఎక్కువ ఫ్లో సెన్సార్ వ్యవస్థ అనే ప్రాజెక్టును వినూత్నంగా తయారు చేయగా , ఆరవ తరగతి విద్యార్థిని మున్నంగి సాయి శ్రీ గ్యాస్ డిటెక్టింగ్ అలర్టింగ్ సిస్టం అనే ప్రాజెక్టును తయారు చేసి జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. ఇరువురి విద్యార్థినీలకు కేంద్ర ప్రభుత్వం చేత పదివేల రూపాయల నగదు బహుమతి కూడా వచ్చినట్లు ఆమె తెలిపారు. అనంతరం పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ అమరనేని మనోజ్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థినిలు వినూత్నమైన నూతన ప్రాజెక్ట్ ఆవిష్కరణలతో పాఠశాలలో అందరి విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శవంతంగా నిలిచారని అన్నారు. ఇరువురి విద్యార్థినీలను ఆయన ప్రత్యేకంగా పిలిచి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం



**తూర్పుగోదావరి/ సీతానగరం/మార్చి 7/జనసముద్రం న్యూస్:**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు ఝాన్సీ లక్ష్మీబాయి, దుర్గాబాయి దేశ్‌ముఖ్ వంటి గొప్ప మహిళలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది సాయి సువర్చల, సౌజన్య, కళాశాల అధ్యాపకులు మీనాక్షి, సుధామయి, వాణి, అలేఖ్య, సిబ్బంది లక్ష్మీలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ హరే రామ కృష్ణ, మాధవ్ సుబ్బారావు, వెంకటేష్, ఫణేంద్ర, శివ ప్రసాద్, షేక్ దర్గా మదనా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మావుళ్ళమ్మ జాతరకు బత్తుల, బొడ్డు లను ఆహ్వానించిన కమిటీ సభ్యులు





**తూర్పుగోదావరి/ సీతానగరం/ మార్చి 7/ జనసముద్రం న్యూస్ :**
మండల కేంద్రమైన సీతానగరంలో వెలసిన గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు నేటీ నుండి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా జాతర నిర్వహణ కమిటీ సభ్యులు మరియు గ్రామ నాయకులు శనివారం రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణను, రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి లను మర్యాదపూర్వకంగా కలిసి, ఆహ్వాన పత్రికను అందజేశారు. అమ్మవారి జాతరకు తప్పక విచ్చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మట్ట వెంకటేశ్వరరావు, కొండ్రపు ముత్యాలు, వలవల రాజా తదితరులు పాల్గొన్నారు.

# బలభద్రపురం సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన నల్లమిల్లి వెంకటరెడ్డి

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, మార్చి:07**



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామ సర్పంచ్‌గా నల్లమిల్లి వెంకటరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఉపసర్పంచ్‌గా కొనసాగుతున్న ఆయన తాజాగా సర్పంచ్ పదవిని చేపట్టారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజల సహకారంతో తన వంతు బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానన్నారు.
అధికారులు వెంకటరెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అధికారులు, పంచాయతీ సిబ్బంది, టిడిపి, వైసిపి నాయకులు, గ్రామ పెద్దలు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వెంకటరెడ్డి పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రానున్న పుష్కరాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం



**తూర్పుగోదావరి/ సీతానగరం/ మార్చి 7/జనసముద్రం న్యూస్ :**
రానున్న పుష్కరాలను పురస్కరించుకుని శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలపై అధికారులతో చర్చించారు. ముఖ్యంగా పుష్కర ఘాట్ల ఏర్పాటు, పారిశుధ్యం, తాగునీరు మరియు భద్రతా సౌకర్యాలపై ఎమ్మార్వో పలు సూచనలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఘాట్ల వద్ద అన్ని వసతులు ఉండే విధంగా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం భారతి, ఎస్ఐ డి రామ్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో కేవీ రెడ్డి, డాక్టర్ ఏవీకే చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# పలువురికి సీఎం సహాయనిధి చెక్కులను అందించిన బొడ్డు



**తూర్పుగోదావరి/సీతానగరం/మార్చి 7/ జనసముద్రం న్యూస్ :**
రాజానగరం అసెంబ్లీ ఇంచార్జ్, రూడా చైర్మన్ మరియు తూర్పుగోదావరి జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి శనివారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ముగ్గుళ్ళ గ్రామంలో 3 చెక్కులు, బొబ్బిలంక గ్రామంలో 2 చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గెద్దం తిమ్మారావు, పెండ్యాల అసేన్ బాబు, ఓబులేని కృష్ణ చైతన్య, సంగన చినపోశయ్య, నిడదవోలు సత్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ హైవే పై వాహనాలు తనిఖీ

- ప్రమాదాలలు లేని ప్రయాణం కొరకు
- మండల పోలీస్ అధికారి మహేష్ నాయుడు

**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మార్చి 07**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి చిన్న ఓరంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యన జాతీయ ప్రధాన రహదారి కలిగి ఉండడం ప్రయాణికుల మరియు వాహనదారుల, ప్రమాదాలకు చెక్ పెట్టుటకు మండల పోలీస్ అధికారి మహేష్ నాయుడు వారి బృందంతో తనిఖీలు చేపట్టడం జరిగింది వాహనాల తనిఖీ నిర్వహించారు. ఆయన ద్విచక్ర వాహనదారులతో మాట్లాడుతూ తప్పనిసరిగా హెల్మెట్స్ ధరించాలని ద్విచక్ర వాహనంలో ముగ్గురు పోరాదని ప్రమాదాలు సంభవిస్తాయని ఆయన సలహాలు ఇచ్చారు. పుచ్చకాయల మహేంద్ర టాటా గూడ్స్ వాహనంలో సుమారు 18 మంది కూలీలు ఒకే వాహనములో వెళతు ఉండడంతో గమనించి కూలీలు ను దింపేశారు. ఎక్కువ సంఖ్యలో వాహనంలో కూలీదారులు ప్రయాణం చేయరాదని ప్రమాదాలు జరిగే సూచనలు ఎక్కువగా ఉన్నాయని ఆయన తెలియజేశారు. మండల పోలీస్ అధికారి మహేష్ నాయుడు మరియు వారి బృందం పోలీస్ సిబ్బంది తనిఖీలు చేపట్టడం జరిగింది రూల్స్ అతిక్రమించిన వారికి జరిమానా ఆన్లైన్ ద్వారా స్వయంగా బాధితులు ప్రభుత్వానికి చెల్లించే అవకాశం







కల్పిస్తామని ఎస్. ఐ, మహేష్ నాయుడు తెలిపారు.

# శ్రీ దండూవారమ్మ తల్లి జాతరలో పూజలు నిర్వహించి, అన్నదానాన్ని ప్రారంభించిన సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి, జన సముద్రం న్యూస్ మార్చి 07:**
లిరాయచోటి పట్టణం పాత రాయచోటిలో వెలసిన శ్రీ దండూవారమ్మ తల్లి జాతర మహోత్సవం శనివారం కన్నుల పండుగగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు రాజంపేట పార్లమెంట్ టీడీపి అధ్యక్షులు, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ఈ వేడుకల్లో పాల్గొన్నారు
ముందుగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు ని ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.





ఈ కార్యక్రమంలో మండ్ల సతీష్, ఉమ్మరశెట్టి సుబ్బరాయుడు, భక్తా సార్, సూరి, నాగేంద్ర, సుబ్బారాయుడు, సతీష్, మహేష్,బాలాజి,నరేష్, మధు, మల్లికార్జున, సాయి ప్రతాప్, రాహుల్, అభి, శివ,సుగవాసిశ్రీనివాసులు,మన్నేరురామాంజనేయులు, బడిశెట్టి రవి, వాకా వాసు, ప్రవీణ్ రాజు, మనోహర్, నాగచైతన్య,మరియు ఇతర ముఖ్య నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# గోనెల విజయలక్ష్మి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆళ్ళ మురళి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**
**జనసముద్రం న్యూస్ మార్చి 7:**
ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గోనెల విజయ లక్ష్మి మృతి కాంగ్రెస్ పార్టీకి, వారి కుటుంబానికి, తీరని లోటు అని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆళ్ల మురళి అన్నారు. శనివారం గోనెల విజయలక్ష్మి స్వగృహానికి వెళ్లి, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ గోనెల విజయలక్ష్మి కుటుంబశీ కాంగ్రెస్ పార్టీ ద్వారా, ప్రజలకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆమె మరణం కాంగ్రెస్ పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డ్ మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతలపూడి శేఖర్, చుంచుపల్లి సర్పంచ్ వీరన్న, చుంచుపల్లి మండల నాయకులు కిషన్, బాలిశెట్టి సుందర్ రాజు, పోస్టాఫీస్ వాసు, బత్తుల వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.



స్వర్గీయ మాజీ జడ్పీ చైర్మన్ గోనెల విజయలక్ష్మి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# భద్రాద్రి రామయ్య కు విరాళంగా బంగారు మధుపర్క పాత్ర విరాళంగా అందించిన అమెరికా నివాసితులు



బంగారు మధుపర్క పాత్రను ఆలయ ఈవో కు అందిస్తున్న దాతలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**
**జనసముద్రం న్యూస్: మార్చి 7:**
దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారికి అమెరికా నివాసితులు ఆజరపు శేషగిరిరావు, సరోజినీ దంపతులు భారీ విరాళం అందించారు. స్వామివారి నిత్య కళ్యాణం లో ఉపయోగించేందుకు సుమారు 80 గ్రాముల బంగారు మధుపర్క పాత్రను ఆలయ ఈవో దామోదర్ రావుకు అందజేశారు.
దీని విలువ సుమారురూ.14 లక్షలుఉంటుందని అధికారులు తెలిపారు.
భక్తుల యొక్క ఉదారతను ఆలయ అధికారులు, యంత్రాంగం వారిని అభినందించారు.

# సివిల్స్ లో జిల్లాలో మెరిసిన ‘లక్ష్మీ రచన‘

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**
**జనసముద్రం న్యూస్: మార్చి 7:**
కృషి, పట్టుదలతో సివిల్స్ లో తన సత్తా చాటుకుంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లెందుకు చెందిన బానోత్ లక్ష్మీ రచన. ఇటీవల విడుదలైన సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో ఆమె 178 వ ర్యాంకు సాధించి సత్తా చాటుకుంది. భానోత్ వెంకటరమణ, తులసమ్మల కుమార్తె అయిన లక్ష్మీ రచన మూడుసార్లు విఫలమైన, పట్టు వదలకుండా నాలుగో ప్రయత్నంలో విజయం సాధించింది.
గతంలో ఇంటర్వ్యూ వరకు వెళ్లి, తృటిలో అవకాశం కోల్పోయినా, తల్లిదండ్రులకు కృషి పట్టుదల, ప్రోత్సాహంతో చదివి సివిల్స్ లో మెరిసి తన సత్తా చాటుకున్నారు.



# వ్యక్తిపై హత్యాయత్నం కేసులో ఐదుగురిని అరెస్ట్ చేసిన కొత్తగూడెం 1టౌన్ పోలీసులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**
**జనసముద్రం న్యూస్, మార్చి 7 :**
ఒక వ్యక్తిపై హత్యాయత్నం కేసులో ఐదుగురిని అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించినట్టు వన్ టౌన్ పోలీసులు శనివారం తెలిపారు. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెం నెహ్రూ బస్తి రైలు పట్టాల సమీపంలో ఈ నెల 4వ తేదీన నరేష్ కోరి (40) సంవత్సరాలు అను వ్యక్తిపై హత్యాయత్నం జరిగింది.
రైలు పట్టాల వద్ద ఉన్న కిరాణా దుకాణం వద్ద స్నేహితుడితో కలిసి మాట్లాడుతున్న నరేష్ పై నాతరి శ్రీనాథ్, లోకేష్, శివ సంజయ్, వసుకుల ఉదయ్, నాతరి రాజేశ్వరరావు అలియాస్ ఐలయ్య లు దాడి చేశారు. రోకలి బండతో నరేష్ తలపై గట్టిగా కొట్టడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. తలకు పలుచోట్ల గాయాలు కావడంతో స్పృహ కోల్పోయి ప్రాణాపాయస్థితికి చేరుకున్నాడు. వైద్యం నిమిత్తం ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి నరేష్ ను తరలించారు.అక్కడ చికిత్స పొందుతున్న నరేష్ పరిస్థితి విషమంగా ఉంది. నెహ్రూ బస్తీ ఏరియాలో నిర్మల అనే మహిళకు చెందిన రెండు అంతస్తుల భవనాన్నిఐలయ్య కొన్ని నెలల క్రితం ఆక్రమించాడు. అతని వద్ద నిర్మల 4 లక్షల రూపాయలు అప్పుగా తీసుకుంది. ఆమెకు అనారోగ్యం కారణంగా ఇల్లు ఖాళీ చేసి వెళ్లడంతో, అప్పు డబ్బులు ఇవ్వకపోవడంతో గత 18 నెలల నుండి, ఆ ఇంట్లో ఐలయ్య కుటుంబంతో ఉంటున్నాడు. అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పినా, ఇల్లు ఖాళీ చేయకుండా ఇబ్బంది పెట్టాడు. ఈ విషయంలో నిర్మలకు నరేష్ సపోర్ట్ చేశాడని కక్ష పెంచుకొని, ఉద్దేశపూర్వకంగా నరేష్ పై దాడి చేసిన ఐదుగురు నిందితులను శనివారం 1టౌన్ పోలీసులు అరెస్టు చేసి, వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరిగిందని, కొత్తగూడెం 1టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ వివరాలను వెల్లడించారు.



# కుర్మపల్లి జడ్పిహెచ్ఎస్ లో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



**2చింతపల్లి, మార్చి 7: జన సముద్రం న్యూస్ ప్రతినిధి**

చింతపల్లి మండలంలోని జడ్పిహెచ్ఎస్ కుర్మపల్లి పాఠశాలలో 2026 సంవత్సరానికి చెందిన పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆనందభరిత వాతావరణంలో సాగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాలలో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కట్టా మహేష్, ఏఏపీసీ చైర్మన్ లక్ష్మమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

పాఠశాలప్రధానోపాధ్యాయులు పద్మాచారి, ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కట్ట మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న విద్య, క్రమశిక్షణ, మంచి విలువలను జీవితంలో ఎప్పటికీ పాటిస్తూ ఉన్నత చదువుల్లో రాణించాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పదో తరగతి విద్యార్థులకు రాబోయే ఎస్ఎస్సి పరీక్షల్లో ఉపయోగపడేలా ఎగ్జామ్ ప్యాడ్స్‌ను బహుమతిగా అందజేశారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలనిఆయనఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోవిద్యార్థులు తమ పాఠశాల జీవితానికి సంబంధించిన అనుభవాలను పంచుకుంటూ గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా ఉపాధ్యాయులు, అతిథులు విద్యార్థుల భవిష్యత్తు విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చొప్పరి వెంకటయ్య మరణం పార్టీకి తీరని లోటు

## సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారని



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చి 7**

మహబూబాబాద్ జిల్లా లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామ సిపిఐ సీనియర్ నాయకుడు చొప్పరి వెంకటయ్య ఇటీవల హఠాన్మరణం చెందగా నేడు సంస్మరణ సభ పూజారి రవి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ వెంకటయ్య మరణం పార్టీకి తీరని లోటు అన్నారు గత 50 ఏళ్లుగా కేసముద్రం మండలంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ ఈ ప్రాంతంలో భూస్వామ్య వ్యతిరేక విధానాలపై పోరాడిన గొప్ప వ్యక్తి వెంకటయ్య అన్నారు ఈ ప్రాంతంలో భూ పోరాటాలు తెలంగాణ ఉద్యమం అనేక ఉద్యమాలలో చెరగని ముద్ర వెంకటయ్య గారు అన్నారు ఆయన మరణం పార్టీకి తీరనిలోటని ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పంజాల రమేష్ వెంకటయ్య కుమారుడు సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ పూజారి రవి భూలోక రెడ్డికమటం ఉపేందర్ మంద భాస్కర్ వీరస్వామి చొప్పరి మల్లయ్య భూక్య శ్రీను సాయి బండి వాసు పెరుగు కుమార్ పాండురంగా చారి వరిపల్లి వెంకన్న చింతకుంట్ల వెంకన్న తండ సందీప్ కేదాసు రమేష్ వీరవెల్లి రవి వెలుగు శ్రావణ్ ఆబోతు అశోక్ లింగ్యనాయక్ తండ సతీష్ పాల్గొన్నారు

# అశ్వాపురం మండలంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

- **ప్రభుత్వానికి ఆదాయం నిల్....**
- **మట్టి మాఫియా దొంగలకు ఆదాయం ఫుల్...**
- **మామూళ్ల మత్తులో రెవెన్యూ యంత్రాంగం...**
- **మట్టి మాఫియా కు అధికార యంత్రాంగం పూర్తి సహకారం....**
- **అక్రమ మైనింగ్ తో కనుమరుగవుతున్న కొండలు గుట్టలు,చెరువులు...**
- **అక్రమ మైనింగ్ మట్టి మాఫియా ఇచ్చే మామూళ్ల మత్తులో రెవెన్యూ ,మైనింగ్, ఇరిగేషన్ అధికారులు....**
- **మండిపడుతున్న స్థానిక ప్రజలు....**



**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వాపురం మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతుంది. రెవెన్యూ అధికారులు మట్టి మాఫియాకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతో ఎంతో విలువైన ప్రసిద్ధి చెందిన కాకతీయుల కాలం నాటి తుమ్మలచెరువు సారవంతమైన మట్టిని పట్టపగలే పెద్ద పెద్ద యంత్రాలతో తవ్వుతూ వందలాది ట్రాక్టర్లు లో అక్రమ మైనింగ్ చేస్తూ అనుమతులు లేని ఇటుక బట్టీలకు మట్టిని తరలిస్తూ వచ్చిన అక్రమ ఆదాయంతో జేబులు నింపుకుంటున్నారు మట్టి మాఫియా దొంగలు.ఎంతోపురాతనమైన ప్రసిద్ధిగాంచిన కాకతీయులనాటి తుమ్మలచెరువు అక్రమ మైనింగ్కారణంగా చెరువు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా తుమ్మలచెరువు మట్టిని అనుమతులు లేని ఇటుక బట్టీలకు భారీ స్థాయిలో తరలిస్తుండడంతో భవిష్యత్ తరాలకు ఇక్కడ ఒక తుమ్మలచెరువు ఉండేది అని చెప్పుకునే పరిస్థితి దాపురించేలా ఉందని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు.

తుమ్మలచెరువు ఆయకట్టును పరిరక్షించాల్సిన ఇరిగేషన్ శాఖ అధికారులు అక్రమ మైనింగ్ జరుగుతున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తూ అంతా మామూలే.గా...అంటున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందిన కాడికి దోచెయ్...

నీ వెనక మేమున్నాం అడ్డొచ్చేది ఎవరు..? నీకెంత..నాకెంత.. అని అక్రమ మైనింగ్ దొంగలకు రెవిన్యూశాఖకు ఒప్పందాలు కుదిరినట్లు వ్యవహారం నడుస్తుందని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. మామూలుగా అయితే కొండలు గుట్టలు చెరువుల నుండిమట్టిని తరలించేందుకు ముందస్తుగా రెవెన్యూ, మైనింగ్ ఇరిగేషన్, శాఖల ముందస్తు అనుమతులు పొంది ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించి ఆన్లైన్ విధానంలో మట్టిని బుక్ చేసుకుని ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన స్థలంలో మానవ అవసరాలకు మట్టిని తరలించాల్సి ఉంటుంది. కానీ అశ్వాపురం మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తుమ్మలచెరువు సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ మట్టి చెరువులు కుంటల్లో చేపడుతున్న అక్రమ మైనింగ్ కు ఎటువంటి అనుమతులు ఉండవు. పెద్ద పెద్ద భారీ జెసిపి యంత్రాలను ఉపయోగిస్తూ వందల సంఖ్యలో జాతరను తలపించే విధంగా అశ్వాపురం మండలంలో విచ్చలవిడిగా కొండలు గుట్టలు చెరువులను ప్రాజెక్టు కాలువలను అక్రమ మైనింగ్ దొంగలు మట్టిని తరలించుకు పోతుండడంతో భావితరాలకుఇవిపూర్తిగాకనుమరుగు కానున్నాయని ఎంతో ప్రసిద్ధి చెందిన తుమ్మలచెరువుకు ప్రమాద గంటికలు మోగుతున్నాయని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు.నిత్యం వందలాది ట్రాక్టర్లతో తుమ్మలచెరువు మట్టిని తరలిస్తున్న ప్రతిరోజు పత్రికల్లో అక్రమ మైనింగ్ పై వార్తలు వస్తున్న, కల్లుండి చూడలేని కబోది లెక్క రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మైనింగ్ కేటుగాళ్లు కొండలుగుట్టలను టార్గెట్ చేసి పెద్ద పెద్ద జెసిపిలతో మట్టిని తోడుతుండడంతో ఎంతో విలువైన అటవీ సంపద,వన్య ప్రాణులు, ఖనిజ సంపద, విలువైన చెట్లనుఅడ్డు తొలగిస్తుండడంతో అంతరించి పోతున్నాయని, అడవి మార్గం గుండా వందలాది మట్టి ట్రాక్టర్లను అనుమతులు లేకుండా ఎలా సాగనంపుతున్నారని అటవీ అధికారులు ఇదంతా చూస్తూ మౌనంగా ఉండడం వెనుక అసలు మతలబు ఏంటి అని మేధావి వర్గం ప్రశ్నిస్తోంది.తుమ్మల చెరువు నెల్లిపాక సొసైటీ పరిధిలో ఉండడంతో, సొసైటీ అధికారులు కూడా అక్రమ మైనింగ్ అడ్డుకోకపోవడం సూచనయంగా ఉంది. అక్రమ మైనింగ్ కారణంగా పంట కాలువలు దెబ్బతింటే ఎవరిది బాధ్యత అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చట్టంలో పొందుపరిచిన విధంగా సహజ వనరుల

వినియోగం వాటి ఫలాలను అందరికీ సమానంగా అందించే బాధ్యత స్థానికంగా ఉండే సంబంధిత అధికార యంత్రంగానికి రెవెన్యూ మైనింగ్ ఇరిగేషన్ శాఖలకు వాటిని పరిరక్షించే బాధ్యతలను అప్పగించింది కానీ ప్రస్తుతం అశ్వాపురం మండలంలోని తుమ్మలచెరువు సీతారామ ప్రాజెక్టు కాలువ మట్టి ,చెరువులు ,కుంటలు కొండలు తదితర సహజ వనరులు అక్రమ మైనింగ్ కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్న, కఠిన చర్యలు తీసుకుని సహజ వనరులను కాపాడాల్సిన అధికారులు మౌనం దాల్చడం వెనక ఆంతర్యం ఏమిటి అని, కంచే చేనును మేసిన చందంగా రెవెన్యూ ,మైనింగ్ ,ఇరిగేషన్ అధికారుల పోకడలు పెడదోవ

పడుతున్నాయని ఇకనైనా భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ఎంతో ప్రసిద్ధి చెందిన కాకతీయుల కాలం నాటి తుమ్మల చెరువులో అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకుని సహజ వనరులను కాపాడాలని స్థానిక ప్రజలు, రైతులు,ప్రకృతి ప్రేమికులు, మేధావులు, కోరుతున్నారు.

# సోమ సీతారాములు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మురళి నాయక్ డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మర్చి 7**

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 19వ వార్డుకు చెందినటువంటివ్యాపారవేత్త సోమ సీతారాములు మరణించగా ఈరోజు వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అదేవిధంగా వారి యొక్క కుటుంబ సభ్యులకు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అలాగే డిసిసి జిల్లా అధ్యక్షురాలుఉమా మురళి నాయక్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు...

ఎమ్మెల్యే మాట్లాడుతూ వారి యొక్క కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండదండగా ఉంటుందని అదేవిధంగా ఆధైర్య పడవద్దని వారి యొక్క కుటుంబానికి భరోసానిచ్చారు.

..ఈ యొక్క కార్యక్రమంలో 19 వ వార్డు కౌన్సిలర్, శిధిరాల జ్ఞానేశ్వర్, అరుణ ఏడో.వార్డుల కౌన్సిలర్లు, గాడిపెల్లి చరణ్ ,పద్మం ప్రవీణ్, నీరుటి లక్ష్మీనారాయణ, అదేవిధంగా, హత్తి రామ్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చిన్ననాటి జ్ఞాపకాలు ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో విలువైనవని జ్ఞాపకాలు గుర్తుచేసిన మోహన్‌రావుకి కృతజ్ఞతలు





**ఎల్కతుర్తి మార్చి 07జనసముద్రం**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల వీరనారాయణపురం గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితులు, ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలతో కలిసి సుమారు ఇరవై సంవత్సరాల క్రితం తీసిన పాత ఫోటోలు తాజాగాబయటకు వచ్చాయి.ఆ పాత ఫోటోలను శనివారం తిరిగి పరిశీలించిన మోహన్‌రావు, అందులో ఉన్న చిన్ననాటి స్నేహితులను గుర్తు చేసుకుంటూ వాటిని వాట్సాప్ ద్వారా అందరికీ పంపించారు. దీంతో ఆ ఫోటోలు చూసిన స్నేహితులు, గ్రామస్థులు పాత జ్ఞాపకాలను మళ్లీ గుర్తు చేసుకుంటూ మోహన్‌రావుకికృతజ్ఞతలు తెలిపారు.చిన్ననాటి జ్ఞాపకాలు ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో విలువైనవని, పాత ఫోటోలు చూసినప్పుడు అప్పటి రోజులు మళ్లీ మన కళ్ల ముందు ప్రత్యక్షమైనట్టుగా అనిపిస్తాయని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులు, గురువులు మరియు గ్రామ పెద్దలను గుర్తు చేసుకుంటూ అందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పాత ఫోటోలు మళ్లీ బయటకు రావడంతో గ్రామంలో ఆ రోజుల జ్ఞాపకాలు చర్చ నీయాంశంగా మారాయి.

# స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మేళ్లచెరువులో జరిగిన 55వ జాతీయ భద్రత వారోత్సవ ముగింపు సభకు ముఖ్యఅతిథిగా శ్రీమతి K.V. శ్రీదేవి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, ఉమ్మడి నల్గొండ జిల్లా పాల్గొన్నారు






**జనసముద్రం న్యూస్ 8 సూర్యాపేట జిల్లా**

హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అలవాల రవి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ కార్యక్రమంలో ప్లాంట్ హెడ్ ఎన్. శ్రీనివాసరావు, జి.ఎం (పి&ఏ) డి. శ్రీరామ్, వి. సూర్యనారాయణ, వేణు నాయుడు, మరియు అన్ని విభాగాల ఘాణ'ం పాల్గొన్నారు.తర్వాత అందరి చేత భద్రతా ప్రతిజ్ఞ చేయించి, ఈ జాతీయ భద్రత వారోత్సవం పురస్కరించుకొని పరిశ్రమలోని పనిచేస్తున్న కార్మికులు, సిబ్బందికి మరియు కాలనీలో నివసిస్తున్న మహిళా మణులకు, స్కూల్ పిల్లలకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. మరియు పరిశ్రమలో పనిచేస్తున్న వారు సేఫ్టీ స్కిప్టులు నిర్వహించారు ,ఈ పోటీల్లో గెలుపొందిన మరియు స్క్రిప్ట చేసిన వారికి వారి చేతుల మీదుగా బహుమతి ప్రదానోత్సవం జరిగింది.ఈ సందర్భంగా శ్రీమతి ఖ.ఎ శ్రీదేవి మాట్లాడుతూ, ఈ సంవత్సరం సేఫ్టీ థీమ్ “భద్రతను మెరుగుపరచడానికి, అందరినీ భాగస్వామ్యం చేయండి, అవగాహన కల్పించండి&సాధికారత చేయండి” అని చెప్పారు .యూనిటీ అండ్ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలు పాటిస్తూ భద్రతను పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం వహించాలని కోరారు.

# ముఖ్యమంత్రి కార్యాలయం గ్రీవెన్స్‌లో ఫిర్యాదు



**ఎల్కతుర్తి మార్చి 07 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామం నుండి మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు దయనీయ స్థితిలో ఉండటంతో ముఖ్యమంత్రి కార్యాలయం గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా దళితరత్న అవార్డు గ్రహీత రేణిగుంట్ల సాంబయ్య మాట్లాడుతూ, దండేపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి ఎల్కతుర్తి మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు గత సంవత్సరం 2025లో వచ్చిన మేత తుఫాన్ కారణంగా పూర్తిగా దెబ్బతిన్నదని తెలిపారు. దీంతో మూడు గ్రామాలకు చెందిన ప్రజలు,రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.రోడ్డు గండి పడటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రాణ నష్టం కూడా సంభవించే ప్రమాదం ఉన్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కావున స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టి డాంబర్ రోడ్డు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ రోడ్డు నిర్మాణం జరిగితే దండేపల్లి, సూరారం, ఎల్కతుర్తి గ్రామాల ప్రజలు మరియు రైతులకు రాకపోకలు సులభంగా మారుతాయని తెలిపారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram